# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 26 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 59 పేజీలు 08 వెల : 6/-


## వచ్చే ఏడాది ' సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను

# తెలంగాణలోనూ చేపడతాం

**పేదలకు అండగా తమిళనాడు సీఎం**

**విద్యలో తమిళనాడు ముందంజ' కార్యక్రమంలో**

**సీఎం రేవంత్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
తమిళనాడులో తీసుకువచ్చిన కామరాజ్ విద్యా విధానం దేశానికే ఆదర్శమనీ, ఈ విధానాన్ని దేశం అనుసరిస్తున్నదని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తమిళనాడులో కొనసాగిస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' కార్యక్రమం హృదయాన్ని తాకుతున్నదని తెలిపారు. తెలంగాణాలోనూ ఈ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేదలకు అండగా ఉన్నారని అన్నారు. అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు అని కొనియాడారు. గురువారం చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'విద్యలో తమిళనాడు ముందంజ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నానని చెప్పారు. ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారని గుర్తు చేశారు. నాన్ ముదలవన్ (స్కిల్ డెవలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం స్కీమ్‌లు ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికల కోసం ఉండడం అదష్టమని అభిప్రాయపడ్డారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య సాంస్కృతిక చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉందని వ్యాఖ్యానించారు. 1991 సరళీకరణ తర్వాత ఆర్థిక విధానాలతో తమిళనాడులో తయారీ రంగం అభివద్ధి చెందిందని చెప్పారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివద్ధి చెందాయని వివరించారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు-తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని చెప్పారు. మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నామన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారని తెలిపారు. దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమేనని గుర్తు చేశారు. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం తమకు ప్రేరణ కలిగించిందని చెప్పారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్నా విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్నట్టు వివరించారు. తెలంగాణలో నైపుణ్యత పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్టు తెలిపారు. ప్రతియేటా తెలంగాణ నుంచి 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారని వివరించారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీసుకొచ్చినట్టు చెప్పారు. పీపీపీ విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, దానికి ఆనంద్ మహేంద్రను ఛైర్మెన్‌గా, కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించామని తెలిపారు. అదేవిధంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించామనీ, ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. దేశంలో రూ. 140 కోట్ల మంది జనాభా ఉన్నా ఒలింపిక్స్‌లో మనకు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని గుర్తు చేశారు. నాలుగు నుంచి ఐదు కోట్ల జనాభా లేని దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ వచ్చాయని చెప్పారు. 30 ఎకరాలు ఉన్న దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వాళ్లకే 16 గోల్డ్ మెడల్స్ దక్కాయన్నారు. ఒక క్రీడాకారిణికే మూడు అర్చరీ గోల్డ్ మెడల్స్ వచ్చాయనీ, మరి మన విజయ గాథ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో మనం ఎక్కడ ఉన్నామనీ, ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 56 అంగుళాల ఛాతీతో ఏం ప్రయోజ నమన్నారు.

## యుఎన్‌జిఏ 80 సబ్మిట్ 2025



8లో..

- బెటర్ టుగెదర్... 80 సంవత్సరాల మైలురాయి
- మల్టీ లాటరీజం.. పునర్ఘటన..
- ప్రపంచాన్ని ఏకత్వంతో ముందుకు తీసుకెళ్లడానికే లక్ష్యంగా యు ఎన్ జి ఏ 80 సమ్మేట్ 2025
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## సీపీఐ ప్రధాన కార్యదర్శిగా డి.రాజా ఎన్నిక

న్యూఢిల్లీ : సీపీఐ ప్రధాన కార్యదర్శిగా డి రాజా మూడోసారి ఎన్నికయ్యారు. ఛండీగఢ్‌లో జరిగిన 25వ సీపీఐ జాతీయ మహాసభ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డి.రాజాను సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పార్టీ మహా సభ 125 మంది సభ్యుల జాతీయ కౌన్సిల్ ఎన్నిక కాగా, తదనంతరం, 11 మంది సభ్యుల జాతీయ కార్యవర్గం, 31 మంది సభ్యులతో నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఎన్నిక అయింది. 11 మంది సభ్యుల సెక్రెటేరియట్‌లో ఒక స్థానం ఖాళీ ఉంది. అమర్‌జిత్ కౌర్, డాక్టర్ బి.కె కాంగో, రామకృష్ణ పాండే, అన్నీ రాజా, డాక్టర్ గిరీష్ శర్మ, ప్రకాష్ బాబు, పి.సంతోష్ కుమార్, సంజయ్ కుమార్, పల్లా వెంకట్ రెడ్డి (తెలంగాణ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కె రామకృష్ణ (ఆంధ్రప్రదేశ్) జాతీయ కార్యవర్గానికి ఆహ్వానితులుగా ఎన్నికయ్యారు.

## సేంద్రియ సాగుకు ప్రాధాన్యం : తుమ్మల



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో సేంద్రియ సాగుకు ప్రాధాన్యమివ్వనున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం సేం ద్రియ సాగుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేచురల్ ఫార్మింగ్ ద్వారా రైతు ల నికర ఆదాయాన్ని పెంచాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో 489 క్లస్టర్లు ఏర్పాటుచేసి 61,125 రైతులను ఎంపిక చేసినట్టు తెలిపారు. అంతకుముందు సీడ్‌మెన్ అసోసియేషన్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం 'సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా'గా గుర్తిం పు పొందిందని, భవిష్యత్తులో 'గ్లోబల్ సీడ్ క్యాపిటల్'గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. విత్తనాల తయారీలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

## గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు..



- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించి పట్టు వస్త్రాలతో సత్కారం



## నింగికెగిసిన అగ్ని ప్రైమ్

**భువనేశ్వర్ :** భారత్ ఆయుధ శక్తి మరో కీలక ముందడుగు వేసింది. తొలిసారి రైలు పైనుంచి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించే సామర్థ్యాన్ని పరీక్షించింది. ఈవిషయాన్ని డీఆర్డీవో, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. అణుసామర్థ్యం ఉన్న అగ్ని ప్రైమ్ క్షిపణిని దీనిపైనుంచి ప్రయోగించినట్టు రాజ్‌నాథ్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఆయన రక్షణ పరిశోధనాభివద్ధి సంస్థ (డీఆర్‌డీవో)ను అభినందించారు. అతితక్కువ సమయంలో అవసరమైన చోటుకు తరలించి ప్రయోగించేలా రైలు ఆధారిత మొబైల్ లాంఛింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. "ప్రత్యేకంగా డిజైన్ చేసిన రైల్ బేస్డ్ మొబైల్ లాంఛర్ నుంచి తొలిసారి క్షిపణి ప్రయోగం చేపట్టాం. రైల్ నెట్‌వర్క్ సాయంతో ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి.. తక్కువ రియాక్షన్ టైమ్‌లో శత్రువు కంటపడకుండా ప్రయోగించవచ్చు" అని పేర్కొన్నారు. ఇక అగ్నిప్రైమ్ మిసైల్‌లో చాలా అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇది భారత రక్షణకు అదనపు బలాన్ని చేకూరుస్తుంది. దీనిలో రింగ్ లేజర్ గైరో ఆధారిత ఇనర్షల్ నేవిగేషన్, మైక్రో ఇనర్షల్

## కేసీఆర్ కృషితోనే హైదరాబాద్‌కు ఖ్యాతి

- బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీ పూర్తి
- నేడు రిబ్బన్ కట్ చేయనున్న రేవంత్‌రెడ్డి
- దేశంలోని 100 శాతం మురుగునీటిని శుద్ధిచేసే ఏకైక నగరంగా సిటీకి గుర్తింపు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ముఖ్యమంత్రిగా నాడు కేసీఆర్ కృషితోనే నేడు 100 శాతం మురుగునీటిని శుద్ధిచేసే దేశంలోనే ఏకైక నగరంగా హైదరాబాద్‌కు ఖ్యాతి దక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు కొనియాడారు. 'కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అంబర్‌పేట సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) దాదాపు పూర్తయింది. మిగతా కొద్దిపాటి పనులను ఇప్పటి ప్రభుత్వం పూర్తిచేసింది. నాడు కేసీఆర్ పూర్తిచేసిన ఆ ప్లాంట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించనున్నారు' అని గురువారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు హైదరాబాద్ నగరమంతటా 31 ఎస్టీపీలను నిర్మించడానికి ఒక ప్రతిష్ఠాత్మక భారీ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ ఎస్టీపీల వల్ల రోజుకు 1,259 మిలియన్ లీటర్ల (ఎంఎల్‌డీ) మురుగునీరు శుద్ధి కానున్నదని, దీనివల్ల హైదరాబాద్ దేశంలో 100 శాతం మురుగునీటిని శుద్ధిచేసే ఏకైక నగరంగా మారనున్నదని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో తలపెట్టిన ఎస్టీపీ నిర్మాణాల పనులు దాదాపు పూర్తయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మిగిలిన కొద్దిపాటి పనులను పూర్తిచేయకుండా రాజకీయాల కోసం ఇప్పటివరకూ జాప్యం చేసిందని విమర్శించారు. ఎట్టకేలకు పూర్తిచేసిన అంబర్‌పేట ఎస్టీపీకి గురువారం సీఎం రేవంత్‌రెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించనున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మేలుచేసేందుకు నిర్మించిన మరో ప్రాజెక్టు తాజాగా వినియోగంలోకి వస్తుందని గుర్తుచేశారు. తాము ఆనాడు వాగ్దానం చేసినట్టుగా దేశంలోనే 100 శాతం మురుగునీటిని శుద్ధిచేసే మొదటి నగరంగా హైదరాబాద్ అవతరించబోతోన్నందుకు గర్వంగా ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు.

## వి9 కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత



8లో..

- డిజిటల్ మీడియా కొరకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
- ప్రజా సమస్యలపై వి 9 కృషి అభినందనీయం

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
26-09-2025



## గోదావరి ఉగ్రరూపం...

### కందకుర్తి అంతరాష్ట్ర వంతెన పైనుండి ప్రవాహం...

### రాకపోకలు బంద్...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**

గోదావరి నది ఎగువ భాగమైన నిజాంసాగర్ నుండి విడుదల అవుతున్న వరదనీటితో పాటు మహారాష్ట్ర లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం ప్రమాదకరంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండలంలో ఉన్న కందకుర్తి అంతరాష్ట్ర వంతెన పైనుండి గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీని కారణంగా, వంతెన మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరదనీరు ఉప్పొంగడంతో నదీ తీర ప్రాంతాల్లోని పంట పొలాలు నీటమునిగాయి, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గోదావరిలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రజలను, రైతులను, పశువుల కాపరులను అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. వరద ప్రాంతాల వైపు వెళ్లవద్దని, చేపల వేటకు సైతం నదిలోకి దిగవద్దని స్పష్టం చేశారు. నది బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తున్న ఈ దృశ్యాలను చూసేందుకు జనాలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి, ప్రయాణికులు, ప్రజలు అటువైపుగా వెళ్లకుండా రెంజల్ పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### ధర్పల్లి సీ.హెచ్.సీ, తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ



**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ధర్పల్లి**

ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ. హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోస స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ. హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు.

### తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలి.. కలెక్టర్

అనంతరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అమ లు చేస్తున్న తీరును పరిశీలించారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్ టి. శాంతకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# అందారి చూపు.... "బోరంచు" వైపు !

- ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో ఆకర్షణగా నిలిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి
- పుష్కలంగా రాష్ట్ర అధికార పార్టీ నేతల మన్ననాలు
- డిసిసి అధ్యక్ష పదవీ కైవాసం కోసం జోరుగ పైరవిలు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లా అదికార కాంగ్రెస్‌లో ప్రస్తుతం అందారి చూపు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా ఉన్నా బోరంచు శ్రీకాంత్ రెడ్డి వైపు మళ్లింది అని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ లో చురుకైనా నాయకుడిగా పెరు తెచ్చుకున్న అయనకు రాష్ట్ర స్థాయి ఆదికరా పార్టీ నాయకుల మన్ననాలు, పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో ఆకర్షణగా నిలుస్తున్నా విషయం చర్చనీయంగా మరింది .జిల్లాలో అదికార పార్టీ కార్యక్రమల్లో మరియు ప్రైవేటు కార్యక్రమల్లో చురుకుగా పాల్గొంటు సందడి చేస్తు అందారిని ఆకట్టు కుంటున్నారు. జిల్లాలో అదికార కార్యక్రమములో పాల్గోనె ఒదుకు వస్తున్నా మంత్రులు, రాష్ట్ర , కేంద్ర నేతల సమావేశంలో బోరంచు హల్ చల్ చెస్తున్నా విషయం తెలిసిందే. అంగబలం, అంద బలం ఉన్నా నేపత్యంలో ఆదిలాబాద్ నియోజకవర్గ వర్గంలో విసృతంగా పర్యటిస్తు మీ కష్టాల్లో కన్నీటి చుక్కను అవుతాను అని ప్రజల్లో బరోసా నింపుతు మీ కోసం నేనున్నాను అంటు బరోసా ఇవ్వడం విశేషాం. తాజాగ అయాన జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం గట్టిగా పోటి పడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీలో హల్ చల్ సృష్టిస్తున్నారు. ఇటివల రాష్ట్ర టి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యావహారాల ఇంచార్జ్ నాయకురాలుతో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శ్రీదర్ బాబుతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో మిత్ర బంధం కొనసాగిస్తు వారి మన్ననాలు,అసిసులు పొందినట్లు తెలుస్తుంది . బోరంచు శ్రీకాంత్రెడ్డి రెడ్డి రెడ్డి సామాజీకా వర్గానికి చెందడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ లో అయాన పెరు ఇప్పుడు మారు మ్రోగుతుంది. ఈ నేపత్యంలో డీసీసీ పగ్గాలు ఈసారి రెడ్డి సామాజీ కావర్గానికి దక్కే అవకాశం ఉన్నా నేపత్యంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి దక్కే విషయం పై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల్లో చార్చ జోరుగ సాగుతుంది . గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగదలు ఆ పార్టీకి నష్టం చేయగా బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు కలిసి రావటం తో రెండు సార్లు ఆదిలాబాద్ నియోజకవర్గ వర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే స్థానం కైవాసం చేసుకోగా తాజాగా 2024 ఎన్నికల్లో బీజేపీ ఎంపి సిటు,మరియు ఎమ్మెల్యే సీటును కైవసం చేసుకోవటం విశేషం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన కూడా ఆదిలాబాద్ లో బీజేపీ హవా కొనసాగడం పట్ల కాంగ్రెస్ హై కామాండ్ ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా తెలుస్తుంది. గడిచిన రెండు సంవత్సరాలుగా డిసిసి అధ్యక్ష పదవి ఖాలిగా ఉండడం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రుపు రాజకియలె కరణం అని పీసీసీ గుర్తించినట్లు సమాచారం. స్థానిక ఎన్నికలకు ముందు డీసీసీ అధ్యక్షున్ని నియమించాలని కాంగ్రెస్ హై కమాండ్ అనుకున్న కూడ ప్రస్థుతం జిల్లాలో చోటు చేసుకున్న కాంగ్రెస్ నాయకుల వర్గ పోరు స్థానిక ఎన్నికల పై ప్రభావం చూపే అవకాశం ఉన్నా నేపత్యంలో డీసీసీ అధ్యక్ష ఎన్నిక నిలిపివేసినట్లు ఆపార్టి వర్గాల ద్వార తెలిసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీకి జిల్లాలలో పూర్వవైభవం తేవాడమే లక్ష్యంగా బలమైనా నాయకు న్ని డిసిసి అధ్యక్షునిగా నియమించలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. డిసిసి పదవి కోసం పోటి తీవ్రంగా ఉన్నప్పటికి జిల్లాలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల అభిప్రాయం మెరకు డిసిసి నియమించే అవకాశం ఉంది. ఇప్పటికే డీసీసీ అధ్యక్ష పోటీలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి , గోకా గణేష్ రెడ్డి ఉన్నారు. డిసిసి ఎన్నిక నాటికి మరి కొన్నీ పెర్లు తేరా మిదికి వచ్చే అవకాశం ఉంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ బాలోపితం కోసం బోరంచు శ్రీకాంత్ రెడ్డి లాంటి చురుకైనా వ్యక్తి కి డిసిసి అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే ఎల ఉంటుంది అనే విషయం కాంగ్రెస్ పార్టిలో అంతర్గత చర్చ జరుగుతున్నట్లు సమచారం. కంది శ్రీనివాస్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గోకా గణేష్ రెడ్డి లు డిసిసి అధ్యక్ష పదవి కోసం పైరవిలు చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఆదికాశతం నాయకులు ఇప్పటికే. డిసిసి అధ్యక్షుడు ఎవరు ఉండాలో వారి అభిప్రయాలు రాష్ట్ర నేతలకు చెప్పినాట్లు సమచారం. రాష్ట్ర టి పిసిసి ఎప్పుడు జిల్లా డీసీసీ అధ్యక్షున్ని నియమించే విషయం పై ఉత్కాంట నేలకొంది.

## జైనాథ్ సీఐ సాయినాథ్ బదిలీ

### నూతన సీఐగా జి శ్రావణ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ సర్కిల్ సీఐగా పనిచెసిన డి సాయినాథ్ సిసిఎస్ నిజామాబాద్ కు బదిలీ అయ్యారు. నూతన సీఐగా హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ విభాగం లో పని చెసిన జి శ్రావణ్ కుమార్ జైనాథ్ సిగా బదిలి పై వచ్చారు. గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా ఎస్పి కార్యాలయం లో పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. జైనథ్ సర్కిల్ పూర్తిగా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నుతానా సిఐ కి సూచించి శుభకాంక్షలు. తెలిపారు.

## డ్రా పద్ధతిన రిజర్వేషన్ల 40 మద్యం దుకాణాల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్‌సి, ఎస్‌టి, గౌడ కులస్తులకు రిజర్వేషన్ల ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎస్.సి లకు 1,4,18,21,28. నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 25 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయిం చడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ఎరియాల్లో తొమ్మిది దుఖానాలు గిరిజనులకు కేటిం చినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మార్క్ అవుట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతి ఇంటికి సంబంధించిన మార్క్ అవుట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు దశల వారీగా నిరంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మార్క్ అవుట్, బేస్‌మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మాన్‌పవర్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్క్ అవుట్ పూర్తయ్యి ఇంకా పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే నిర్మాణం మొదలయ్యేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులను గుర్తించి మహిళా సంఘాల ద్వారా రుణాలు కల్పించేలా చూడాలని, ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

బ్యాంకులు జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశిం చారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని,విస్తృత అవగా హన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్ డిపోలను బలోపేతం చేయాలి

### ౨జిసిసికి పూర్వ వైభవం తేవాడమే లక్ష్యం

### జీసీసీ డివిజనల్ ఇంచార్జి మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో జీసీసీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న డీఆర్ డిపోలు కేవలం బియ్యం (ఉచిత రేషన్) సరఫరా కే పరిమితం కాకుండ , వాటిని బలోపేతం చేయాలని జీసీసీ డివిజనల్ ఇంచార్జి మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఆదేశాల మెరకు గురువారం ఇచ్చోడ, ఆదిలాబాద్ సొసైటీల మేనేజర్లు, అకౌంటెంట్ లు, గోడౌన్ క్లర్క్ లు, జూనియర్ అసిస్టెంట్, సేల్స్ మెన్ లతో ఆదిలాబాద్ జీసీసీ సొసైటీ కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ జిసిసి సందర్భంగా జిసిసి డివిజనల్ ఇంచార్జి మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ మట్లాడుతు డి ఆర్ డిఫోలలో బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు సైతం అందుబాటులో ఉంచాలని,డి అర్ డిఫోలకు తిరిగి పూర్వ వైభవం తీసుకొని రావలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిసిసి బలోపితం కోసం అందారు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మేనేజర్ గులాబ్ సింగ్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సేల్స్ మెన్, డివిజనల్ ఆఫీస్ సిబ్బంది లింబారావు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి ప్రోత్సహిస్తాం

### ఉట్నూర్ ఐటిడిఎ గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో వివిధ వ్యాపారాలలో గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తామని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం ఐ.టి.డి.ఎ. పరిధిలోని మాలేబోరిగాం గ్రామంలో స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తరాకుల తయారీ కేంద్రాన్ని జె.డి.ఎం. నాగభూషణం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు పరుస్తూ ప్రోత్సహించడం జరుగుతుం దని తెలిపారు. మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమం లో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ నిధులతో ఆదిలాబాద్ రూరల్ మండలం మాలే బోరిగం గ్రామంలో జై జంగుబాయి విస్తరాకుల యూనిట్ ను ప్రారంభించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ..

### కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్, జీవీఆర్, తూమువేణు



**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి**

ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టి పి సి సి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రె స్ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ సూచించారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి లో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు. విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య , తూము వేణు , గొట్టిముక్కలవెంకటేశ్వరరావు , గోపిశెట్టి రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-09-2025)_times of varha main (13-2).qxd 9/26/2025 6:10 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పండుగకు ఊరెళ్తున్నారా - జరభద్రం..

### బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి**



రానున్న దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులు ఉండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 'దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి,ఊరు వెళుతున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి, ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు,బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిదిఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి, టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలిఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు...

# రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

### అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రమణ్ రెడ్డి, ప్రశాంత్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ భవన్ లో ఈ ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా ఎల్. రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీ. ప్రశాంత్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర సంఘం నుంచి ఎన్నికల అధికారులుగా నారాయణ రెడ్డి, నిరంజన్ రావు సమక్షంలో జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించారు. జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, కలెక్టర్ కార్యాలయం డివిజన్ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, తహసిల్దార్లు పాల్గొని జిల్లా సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు..

### నివాళులు అర్పించిన రాజేశ్వర్ రావు..




**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి వడ్డేపల్లి రాజేశ్వర రావు బీజేపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ "దీన్ దయాల్ ఉపాధ్యాయ, అంత్యోదయ తత్వాన్ని దేశానికి అందించిన మహానుభావుడు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ఆత్మనిర్భర్ భారత్, సబ్కా సాథ్ -సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, యువ మోర్చా నాయకులు అక్కినపల్లి సాయికుమార్, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, వీరన్ కుమార్, రమణారెడ్డి, మంజునాథ్, ఫణీంద్ర శర్మ, బచాత్తర్ సింగ్, భగవాన్ సింగ్ పాల్గొన్నారు..

# సీతాయిపేట్ లో అట్టహాసంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



### ప్రారంభోత్సవాలు చేసిన రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులైన మానస, స్వరూప, నిశాంత్, సాయిరాం, గంగాధర్ లను వారి కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశాలు చేయించారు. రూరల్ నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ గృహ ప్రవేశాలు కావడంతో ఎమ్మెల్యే భూపతి రెడ్డి లబ్దిదారులకు తన తరపున స్వయంగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్ధిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో సొంతింటి కల సాకారం చేసుకోగలిగామని లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కాగా, లబ్దిదారులకు పూర్తి స్థాయిలో బిల్లులు అందాయా..? ఇంటి నిర్మాణం విషయంలో అధికారులు తోడ్పాటును అందించారా...? అని కలెక్టర్ లబ్దిదారులను ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఇళ్లను కట్టుకోవాలని, అనవసర ఆర్భాటాలకు పోయి అప్పుల పాలు కాకూడదని కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ రేబిస్ డే సందర్భంగా వెట్ వ్యూ పెట్ క్లినిక్ ఉచిత వ్యాక్సిన్..

### యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఏర్పాటు

### జయభేరి పార్క్ కొంపల్లి ఉచితంగా వెట్ వ్యూ పేట్ క్లినిక్ కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




రేబిస్ వ్యాక్సినేషన్ ని ప్రముఖ వ్యక్తి లూయిస్ పాస్టర్ కనుగొన్నారు.అతను సెప్టెంబర్ 28 వ తేదీ రోజునే పరమపదించారు .కావున అదే సెప్టెంబర్ 28 వ తేదీరోజు నుండి గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం వరల్డ్ రేబిస్ డే నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వైద్యుడు దినేష్ మోహిత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇండియాలో రేబిస్ కారణంగా 35 శాతం మనుషులు చనిపోతున్నారు .కావున ప్రతి ఒక్కరు యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ నీ జంతువులకు కుక్కలకు, పిల్లులకు ఇప్పించవలసిందిగా కోరుతున్నారు.. తద్వారా జంతువులు మరియు హ్యూమన్ రేబిస్ వల్ల మరణం లేకుండా ఆరోగ్యంగా ఉండగలం . రేబిస్ డే సందర్భంగా సెప్టెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు వెట్ వ్యూ పెట్ క్లినిక్ ద్వారా ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ జయభేరి పార్క్ కొంపల్లి లో ఉచితంగా ఇవ్వబడుతున్నందున ప్రతి ఒక్కరు తమ కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించవలసిందంగా డాక్టర్లు సుజాత,దినేష్ మోహిత్ కోరడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మహాదేవ్ సేవ ట్రస్ట్ కూడా ఎప్పుడు అండగా ఉంటుందని వైద్యులు తెలిపారు.

# బతుకమ్మ.... బతుకునిచ్చే పండుగ..

### ఆడపడుచులందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు..

### పిఏసి చైర్మన్ గాంధీ

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ప్రపంచంలో దేవున్ని పూలతో పూజచేస్తె ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆ పువ్వులనే దేవతగా పూజించే అతి గొప్ప పర్వదినం బతుకమ్మ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య చందానగర్ సర్కిల్ -21 ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో డీసీ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణఆచార ,సంస్కృతి,సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన పి ఏ సి చైర్మన్ గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు..

# పిహెచ్‌సిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగను మండల ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నారని మండల వైద్యాధికారి డా.వినీత్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సిబ్బంది ప్రత్యేకంగా,సంబరంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ మహిళా సిబ్బంది రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఉల్లాసంగా ఆడిపాడారు. అనంతరం మండల వైద్యాధికారి డా. వినీత్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు అత్యంత ప్రీతికరమైన పండుగల్లో బతుకమ్మ ఒకటని అన్నారు.తమ మహిళా సిబ్బంది ఆసుపత్రి ప్రాంగణంలోనే బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో పండుగను ఘనంగా నిర్వహించారని తెలిపారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే కృష్ణారావుకి వినతి పత్రం

### ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తాను.. ఎమ్మెల్యే కృష్ణా రావు

### ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం కొరకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము,భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు, సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సానుకూలంగా స్పందిస్తూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల పరిశీలన



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణాని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కూడా నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, సిద్దయ్య, మహేష్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 26-09-2025


# స్నేహ సొసైటీలో ఘనంగా బతుకమ్మ పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మన పూర్వీకులు బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకతను ఇచ్చారని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆయా కార్యక్ర మాల సిబ్బందితో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని, ఇది దైవ భక్తితో కూడుకున్నది కాదని బతుకమ్మ ఆడటం మహిళలకు ఎంతో ఆరోగ్యకరమన్నారు. కాబట్టి మన పూర్వీకులు బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకతను ఇచ్చారని చెప్పారు. స్నేహ సొసైటీతో నా అనుబంధం 30 ఏళ్ల నాటిదని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈరోజు స్నేహ సొసైటీకి వచ్చి స్నేహ సొసైటీ లోని దివ్యాంగ బాలలు, సిబ్బందితో కలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు. దీంతో పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి యసుద్దయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకునే పెద్ద పండుగని, ప్రకృతిలో లభించే పూలను పూజించే పండుగ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ లేదని, అది తెలంగాణ ప్రత్యేక పండగానే తెలంగాణ సాంప్రదాయాలకు సాంస్కృతికి బతుకమ్మ ఒక ఉదాహరణ అని, నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు తెలంగాణ సాంప్రదాయ పండుగైన బతుకమ్మను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని తెలిపారు. జిల్లా పాలనయాత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్నేహ సొసైటీలో స్నేహితులందరితో సంతోషంగా బతుకమ్మను అందరం కలిసి రంగు రంగుల పూలతో పేర్చి బతుకమ్మ ఆడడం సంతోషంగా ఉందని అన్నారు. స్నేహ సొసైటీలో దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, అందుల పాఠశాలలోని సిబ్బంది, టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బందితో ఈ పండుగను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో మహిళలు జరుపుకునే అత్యంత గొప్ప పండుగని చెప్పారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ సభ్యులు టీ. వీరేశం, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, స్నేహ సొసైటీ వివిధ కార్యక్రమాల్లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల కోసం వినియోగించుకుంటున్నారు..
## ఇళ్ళ నిర్మాణం మర్చిపోతున్నారు

**సిపిఎం నగర కార్యదర్శి బెజగం సుజాత**

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గత 17 సంవత్సరాలుగా నివసిస్తున్న సుందరయ్య కాలనీవాసులను ఎన్నికల సమయంలో ఓటింగ్ కోసం వచ్చిన ప్రతినిధులు ఇండ్లు నిర్మించి ఇస్తామని, పట్టాలు ఇస్తామని చెబుతూ మభ్యపెడుతూ ఓటింగ్ ఉపయోగించుకుంటున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావట్లేదు అని సిపిఎం నగర కార్యదర్శి బెజగం సుజాత ఆరోపించారు. స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారనీ అన్నారు. సుందరయ్య కాలనీ సమస్యలను పరిష్కారం ప్రభుత్వ అధికారుల పరిష్కరించకపోతే రేపు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు హైమద్, భీమశంకర్, జలేక,



నరసమ్మ, రహిమా, వరలక్ష్మి గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కవిసమ్మేళనానికి ఘనపురం దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్

తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహిస్తున్న బతుకమ్మ కవి సమ్మేళనానికి నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పాల్గొననున్నారు. ఈ మేరకు తనకు సాహిత్య అకాడమీ నుంచి ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో జరగనున్న ఈ కవి సమ్మేళనంలో బతుకమ్మ పండుగ గొప్పతనంపై ఘనపురం దేవేందర్ కవితా పఠనం చేయనున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం ఆర్ఎఫ్) 59 చెక్కులను దాదాపు రూ. 28 లక్షలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశ మనం కలిగిస్తాయన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు నిరంతరంగా అందిస్తాన్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండలం కల్దుర్కిలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి పసుపుతో గౌరమ్మను చేసి పూజలు నిర్వహించారు.ముందు తమ ఇంటి ఎదుట వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు.అనంతరం దుర్గాదేవి మండపం వద్ద బతుకమ్మలను ఒకే చోట ఉంచి ఒక్కేసి పువ్వేసి చందమామ..చిత్తు చిత్తుల బొమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం సమీప చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ సంబరాలు నిదర్శనం అని, ప్రతి సంవత్సరం తమ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నట్లు వీడిసి చైర్మన్ బంటు గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ న్యాలం శ్రీనివాస్ ,మొగులయ్య ,సిరిగిరి అశోక్ ,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## కోతులు పట్టణాలకు వచ్చేస్తున్నాయి.


టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఆకలి పోరాటం కోతులను సైతం పట్టణాలకు వచ్చేలా చేస్తున్నాయి. ఒకప్పుడు అడవుల్లో గుట్టల్లో తప్ప బయట కనిపించని కోతులు ఇప్పుడు పట్టణాల్లో తిరుగుతున్నాయి. మనిషి తన అవసరాల కోసం అడవులు గుట్టలను నరికి వేయడం వలన వాటి నివాసాలు దెబ్బతిని, తినడానికి ఏమీ దొరకక పట్టణాల్లోకి వస్తున్నాయి. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తన ఆకలి తీర్చుకోవడం కోసం రెండు కోతులు ఆటోలో ఉన్న మక్క బుట్టలను ఎత్తుకుపోయి తింటున్నాయి. ఇప్పటికే కుక్కలతో భయభ్రాంతులకు గురి అవుతున్న ప్రజలకు కోతు ల తో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.



## జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దయాకర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది దయాకర్ గౌడ్ నియమితులయ్యారు. నిజామాబాద్ నగరానికి చెందిన రంగు దయాకర్ గౌడ్ సీనియర్ న్యాయవాదిగా కాంగ్రెస్ లీగల్ సెల్లో వివిధ హోదాలలో ఆయన పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కో కన్వీనర్ గాను ఆయన వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో న్యాయవాద జేఏసీ తరఫున ఆయన రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడారు. దయాకర్ గౌడ్ నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడాలో గల రావోజీ సంఘం ఉన్నత పాఠశాలలో 1991లో పదవ తరగతి పూర్తి చేసుకు న్నారు. అనంతరం కంటేశ్వర్ లో గల సిఎస్ఐ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్నారు. తదనంతరం బోధన్ లోని శక్కర్ నగర్ (బెల్లాల్) లో గల మధుమలాంచ డిగ్రీ కాలేజీలో 1993 నుంచి 1996 వరకు తన డిగ్రీని పూర్తి చేశారు. అదేవిధంగా నిజామాబాద్ లా కళాశాలలో 1997 నుంచి 2001 వరకు న్యాయవాద విద్యను ఎల్ఎల్బి పూర్తి చేశారు. అదేవిధంగా బార్ కౌన్సిల్లో ఎన్రోల్మెంట్ చేసుకొని నిజామాబాద్ కోర్టులో జూనియర్ న్యాయవాదిగా బండారి కృష్ణ నంద్ వద్ద తన ప్రాక్టీస్ ప్రారంభించారు. అంతేకాకుండా జర్నలిస్టుగా పలు తెలుగు జాతీయ దినపత్రికల్లో లీగల్ రిపోర్టర్ గా దయాకర్ గౌడ్ పని చేశారు. నిజామాబాద్ జిల్లా కోర్టులో సుమారు రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా పనిచేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎదిగారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతమే దేశ అభివృద్ధికి మంత్రం

**సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నత వ్యక్తి పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతమే దేశ అభివృద్ధికి మంత్రం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నత వ్యక్తి పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మారుతీ నగర్ స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నత వ్యక్తి పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ అన్నారు. దీనదయాల్ జీ ఆశించినట్టుగా చిట్టచివరి పేదోనికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో భారత దేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యమైన దేశంగా, ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నెలబెట్టాలనే ఆశయంతో, జాతీయ పునరనిర్మాణం లక్ష్యంగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూనియర్ కళాశాలలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పం మేరకు ఇంటర్ బోర్డ్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో శుక్రవారం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొని తమ విద్యార్థి చదువు విషయమై శ్రద్ధ వహించాలని సూచించారు. కళాశాలలో అధ్యాపకుల నుంచి నేర్పాల్సిన అంశాలను, విద్యార్థిల ఇబ్బందులను ఈ సమావేశంలో తల్లిదండ్రులు తెలియజేయవచ్చన్నారు. విద్యార్థుల హాజరు, విద్యాభ్యాసం ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల మార్కులు ఈ సమావేశంలో తల్లిదండ్రులకు వివరిస్తామని తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఇదే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నూతనంగా ఎన్నుకోబడిన రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం పూర్తిస్థాయిలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్. రమణ్ రెడ్డి బి. ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల పదవి కాలానికి గాను జిల్లా పూర్తి కార్యవర్గాన్ని ఎన్నిక చేసి కార్యవర్గ సభ్యుల జాబితాను వెల్లడించారు. జిల్లా శాఖ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎల్. రమణ్ రెడ్డి (డి ఏ ఓ, ఆర్డిఓ కార్యాలయం నిజామాబాద్), అసోసియేట్ అధ్యక్షులుగా పి. శ్రీనివాస్ రావు (సూపరింటెండెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), ఉపాధ్యక్షులుగా బి. ప్రభు (ఏ ఆర్ ఐ, తహసీల్దార్ కార్యాలయం డిచ్‌పల్లి), వై. వి. శశిభూషణ్ (తహసీల్దార్ సాలూర), ఎం. శైలజ (నాయబ్ తహసీల్దార్, తహసీల్దార్ కార్యాలయం ఇందల్వాయి), పి. వినయ్ సాగర్ (నాయబ్ తహసీల్దార్, తహసీల్దార్ కార్యాల యం నిజామాబాద్ రూరల్), ప్రధాన కార్యదర్శిగా బి. ప్రశాంత్ కుమార్ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), నిర్వహణ కార్యదర్శులుగా డి. వసంత్ రావు (నాయబ్ తహసీల్దార్, ముప్కాల్), బి. భరద్వాజ్ ( జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), సంయుక్త కార్యదర్శులుగా బి. రాజశేఖర్ (నాయబ్ తహసీల్దార్, ఆర్డిఓ కార్యాలయం నిజామాబాద్), ఎస్. సవిత (సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), ఎస్. రాము (రికార్డు అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), డి. శ్రవణ్ కుమార్ తహసీల్దార్, రెంజల్), కె. గంగరాజం ఎమ్మార్వై, తహసీల్దార్ కార్యాలయం సిరికొండ), క్రీడా / సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్. విజయరామ రాజు (జూనియర్ అసిస్టెంట్, తహసీల్ కార్యాలయం నిజామాబాద్ సౌత్), కోశాధికారిగా బి. విజయ్ కాంత్ రావు (తహసీల్దార్, నిజామాబాద్ నార్త్) ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి. విజయేందర్ రెడ్డి ( సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), పి. సంతోష్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్, సబ్ కలెక్టర్ కార్యాలయం ఆర్మూర్), ఎన్. ప్రభాకర్ ( ఎమ్మార్వై, తహసీల్ కార్యాలయం నిజామాబాద్ నార్త్), నాగేశ్వర్ రావు (ఎమ్మార్వై, తహసీల్దార్ కార్యాలయం నిజామాబాద్ సౌత్), పి. శైలజ ( జూనియర్ అసిస్టెంట్, తహసీల్ కార్యాలయం నిజామాబాద్ సౌత్), ఎన్. వి. కృష్ణ చైతన్య (టైపిస్ట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), సందీప్ (సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ కార్యాలయం నిజామాబాద్), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పి. వెంకట రమణ (తహసీల్దార్, నవిపేట్), ఎం. దత్తాద్రి (తహసీల్దార్, ఎడపల్లి), ఎ. శ్రీధర్ ( డి ఏ ఓ, సబ్ కలెక్టర్ కార్యాలయం ఆర్మూర్) ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ కార్యవర్గం 2025 %-% 2028 సంవత్సరం వరకు మూడు సంవత్సరాల పదవికాల పరిమితి కోసం ఎన్నుకోబడినదని తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
26-09-2025


# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ గురువారం సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లతో ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు, ముందస్తు సన్నద్ధతపై సమీక్ష జరిపారు. 2002 ఓటరు జాబితాతో కొత్త ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని తహసీల్దార్లకు సూచించారు. తప్పిదాలకు తావు లేకుండా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలక్టోరల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా.., భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులన్ని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులకు, సాదాబైనామా అర్జీలకు సంబంధించి ఇప్పటికే నోటీసులు జారీ చేసిన దృష్ట్యా, రెవెన్యూ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ జరిపి దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నాం...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా వేగంగా వాటిని పరిష్కరించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం బోధన్ పట్టణం పాండు ఫారం లో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఒక విద్యుత్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుతం బోధన్, జాడి, నవీపేట్ లలో విద్యుత్ సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇటీవల వరద ముంపుకు విద్యుత్ ట్రాన్స్ఫారాలు దెబ్బ తిన్నాయన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది అధికారులు యుద్ధ ప్రాతిపదికన వాటి మరమ్మత్తులు చేపట్టడం, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగం పెరగడంతో నాణ్యమైన విద్యుత్ అందించడానికి వీలుగా విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. రెండు నెలలలో స్టేషన్ల నిర్మాణాలు పూర్తి అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి నగేష్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, పట్టణ, మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి, దాము, సాంబిరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ఏఈ కృష్ణ తదితరులున్నారు.

# దీన్ దయాల్ దివ్యాంగజన్ రియాబిలిటేషన్ స్కీం ను ప్రవేశపెట్టింది

**జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ దివ్యాంగజన్ రియాబిలిటేషన్ స్కీం ను ప్రవేశపెట్టి స్వచ్ఛంద సేవ సంస్థలకు నిధులను అందిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలలో ఆయన గౌరవాధ్యక్షుడుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి సాధారణ పిల్లలతో సమానంగా ఎదగడానికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీని ఆయన అభినందించారు. దివ్యాంగుల అభివృద్ధిని కాంక్షిస్తూ వారికోసం వివిధ కార్యక్రమాలను చేపట్టి నిర్వహిస్తున్న స్నేహ సొసైటీని ఆయన అభినందించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని నార్మల్ పాఠశాలలో, దివ్యాంగుల పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం, పాటల పోటీలు సాధారణ పిల్లలతో పాటు దివ్యాంగులను ప్రోత్సహించే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఉత్తర మండల విద్యాశాఖ అధికారి వెంకట నారాయణ గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు వీరేశం, రమణారెడ్డి, ల్యాబ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న అంద విద్యార్థులకు క్యాష్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాలలు సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు, అంద విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడపల్లిలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభం...

**వర్షాల భయంతో రైతుల్లో ఆందోళన...**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా, ఎడపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పంట కోతలను ప్రారంభించారు. మండలంలో సుమారు12 వేల ఎకరాల్లో వరి సాగు జరగగా, చెరువులు, బోరు బావుల వంటి నీటి వనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో పంట కోతకు వచ్చింది. జూన్ నెలలో నాట్లు వేసిన వరి పైరు ఇప్పుడు కోత దశకు చేరుకోవడంతో రైతులు ఈ కోతను మొదలుపెట్టారు. ఎడపల్లి మండలం జైతపూర్ గ్రామానికి చెందిన రైతు కంటె వెంకటేశ్వర్ రావు, తమ 8ఎకరాల భూమిలో సాగు చేసిన వరి పంట కోతకు రావడంతో, మండలంలోనే మొదటిగా కోత మిషన్ సహాయంతో పంట నూర్పిడి చేశారు.



అయితే, కోతలు ప్రారంభమైనప్పటికీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పండిన ధాన్యం పచ్చిగా ఉండడంతో మార్కెట్లో ధర తగ్గింపు సమస్య ఎదురవుతోందని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో, దళారులు, వ్యాపారస్తులు ఈ పరిస్థితిని అదునుగా తీసుకుని ధరను మరింత తగ్గించి కొనుగోలు చేస్తారని రైతులు భయపడుతున్నారు. తక్కువ ధరలకు అమ్మకానికి జరిగితే అది తమకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తుందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుకుంటున్నారు.

**వర్షాలు, ధరల తగ్గింపుపై రైతుల ఆందోళన...**

# రబి వరి పైరు బోనస్ అందజేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

గత వేసంగి ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ అందజేయాలని హున్స సహకార సంఘం మహాజనసభలో రైతులు తీర్మానం చేశారు. గురువారం హున్స సహకార సంఘ సర్వసభ్య సమావేశం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత వేసవికాలంలో వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించారాని అన్నారు. వారికి ప్రకటించిన విధంగా 500 రూపాయల బోనస్ ను రైతులకు వెంటనే అందజేయాలని తీర్మానించారు. మహిళా సంఘాల ద్వారా కాకుండా కేవలం సహకార సంఘాల ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని తీర్మానించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలతో సహకార సంఘ పరిధిలోని ఖాజాపూర్, మందర్న, హున్స గ్రామాల పరిధి లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఎకరాకి రూ.20,000ల చొప్పున నష్టపరిహార అందజేయాలని తీర్మానించారు. రైతుల సౌకర్యార్థం మందరన్న గ్రామంలో 250మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. సంఘ కార్యదర్శి హనుమంతరావు బదిలీ నిలిపివేయాలని నిలిపివేయాలని జిల్లా సహకార అధికారికి సంఘ సభ్యులు తీర్మానం చేసి పంపించారు.

# "కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు"

**గౌరీమాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ




ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటేశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా....?**

**ప్రశ్నించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**ఖానాపూర్, కాలూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, మంజూరు పత్రాలు అందజేత**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ డివిజన్ - 1 ఖానాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. బుధవారం రోజు ఖానాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని, మహిళల కోసం ఇందిరమ్మఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సోలార్ ప్లాంట్ లు, డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని, ఇందిరాస్ మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి బస్సులు కొని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా సోలార్ ప్లాంట్ లను పెట్టుకుని విద్యుత్ ను ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని, ప్రభుత్వమే మహిళలకు డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వంటి సంక్షేమ పథకాలు ఇస్తున్నారా అని ప్రజలు బిజెపి వారిని ఒకసారి ప్రశ్నించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సూచించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ కట్టిన కాలేశ్వరం మూడు సంవత్సరాలకే కూలిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులన్ని ఇప్పటివరకు ఎటువంటి సమస్య లేకుండా ఉన్నాయని అన్నారు. కెసిఆర్ కుటుంబంలో ఆస్తి గొడవలు జరుగుతున్నాయని, ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఖానాపూర్ గ్రామానికి 12 కోట్ల నిధులను కేటాయించి రోడ్లు, అంగన్వాడి భవన్, మహిళా భవన్ వంటివి కట్టించామన్నారు. ప్రస్తుతం ఖానాపూర్, కాలూర్ గ్రామాలకు కలిపి 86 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంగోపాల్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షుడు కోర్వ రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, ఎ ఏం సి డైరెక్టర్లు బాగా రెడ్డి, రాజలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, సీనియర్ నాయకులు బాగా రెడ్డి, అగ్గు భోజన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా బిజెపిని స్థాపించారు

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

దీనదయాల్ జీ ఆశించినట్టుగా చిట్టచివరి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో భారత దేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యమైన దేశంగా, ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నెలబెట్టాలనే ఆశయంతో, జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా భారతీయ జనతా పార్టీని స్థాపించారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహెూన్నత వ్యక్తి పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ అన్నారు. దీన దయాల్ జీ రూపొందించిన ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతం ఆధారంగానే బిజెపి మొదట 2 సిట్ల నుండి ఈ రోజు దాదాపు 300 సిట్లతో మూడు సార్లు వరసగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగి ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ దేశంలో అట్టడుగు స్థాయి పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే దీన్ దయాల్ జీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. గత 11 ఏళ్ల నరేంద్రమోదీ మన బిజెపి పరిపాలన చూస్తే అనేక విప్లవత్మక విజయాలతో పాటు సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు. ప్రధానమంత్రి అవస్ యోజన, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన, ఆయుష్మాన్ భారత్, పసల్ భీమా యోజన, ఉజ్వల యోజన, సూకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్, విశ్వకర్మ యోజన ఇలా అనేక సంక్షేమ పథకాల ధ్వారా దేశ ప్రజలు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. వికసిస్తున్న భారత దేశంలో బిజెపి సాధించిన విప్లవత్మక విజయాలు ఎన్నో ఉన్నా ఇంకా సాధించవలసినవి కూడా చాలా ఉన్నాయని, భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న శ్యామప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్ జీ అద్వానీల కల సాకారం చేయాలన్నా, ఈ దేశాన్ని అఖండ భారతంగా తీర్చిదిద్దలన్నా కార్యకర్తలు ఇదే స్పూర్తితో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, ప్రధానకార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వెలగని ఐమ్యాక్స్, లైట్స్ పట్టించుకోని అధికారులు..

**స్వయంబూ సిద్దరామేశ్వర కమన్ చీకటి మాయం**

**దారి తెలియక భక్తుల ఆగచాట్లు**

**పండగల వేళ పనికిరాని లైట్స్**



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూరు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి స్వయంభు సిద్ధ రామేశ్వర ఆలయం ఎంతో ప్రతిష్ట కలిగినటువంటి ఆలయం. నిత్యం ఎంతోమంది భక్తులు ఆ దేవదేవుని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందుతూ ఉంటారు. గత కొంతకాలంగా సిద్ధ రామేశ్వర కమాన్ వద్ద ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ పనిచేయలేనటువంటి స్థితిలో ఉంది. రాత్రిపూట వెలుగు లేక భక్తులు చాలా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. సిద్ధ రామేశ్వర కమాన్ వద్ద బ్యాంకులో దుకాణాలు షోరూంలు వెలసి నిత్యం రద్దీగా మారింది అలాంటి రద్దీగా ఉన్నటువంటి స్థలంలో సెంట్రల్ లైటింగ్ లేక ఆరు దాటిన తర్వాత స్థలమంతా చీకటిగా మారిపోతుంది. శ్రీరామ్ నగర్ కాలనీ వాసులకు మెయిన్ రోడ్డు కమాన్ వద్ద నుంచే ఉంది. నిత్యం ఆరోగ్య అంటే తిరుగుతూ ఉంటారు సెంట్రల్ లైటింగ్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. భక్తులకు రూట్ తెలియక ముందుకు వెళ్లి మళ్లీ వెనక్కు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి సెంట్రల్ లైటింగ్ రిపేర్ చేయవలసిందిగా శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు. అన్ని లక్షలు పెట్టి లైటింగ్ పెట్టి సరియైన మెయింటెనెన్స్ లేక కనీసం ఒక రెండు సంవత్సరాలు కూడా సరిగ్గా వెలగలేదని ప్రజలు వాపోతున్నారు. వచ్చేది దసరా పండుగ ,బతుకమ్మ పండుగ కాబట్టి ఈ పెద్ద పండుగలు జరుపుకోవడానికి ప్రజలు గుడికి వెళ్తారు. వచ్చే పండుగల లోపల సెంట్రల్ లైటింగ్ రిపేర్ చేయించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కలెక్టర్ రాహుల్ రాజ్**

**టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ , ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి లను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు కులస్తులు ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.

## వర్షంలోనూ తరగని బతుకమ్మ శోభ



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ప్రకృతి ప్రకోపించినా,సంస్కృతీ సంప్రదాయాల పట్ల తెలంగాణ మహిళల నిబద్ధత చెక్కుచెదరదని ఎడపల్లి మండలంలో నిరూపితమైంది. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, మంగళ్పహాడ్, ధర్మారం,ఠాణాకలాన్, అంబం,కుర్నాపల్లి వంటి గ్రామాల్లో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉదయం నుంచే కురుస్తున్న భారీ వర్షం బతుకమ్మ సంబరాలకు ఆటంకం కలిగించి నప్పటికీ, మహిళలు తమ ఉత్సాహాన్ని అణువంత కూడా తగ్గించుకోలేదు. రంగురంగుల పూలతో అత్యంత సుందరంగా, కళాత్మకంగా బతుకమ్మలను పేర్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానను లెక్క చేయకుండా, పెద్ద సంఖ్యలో మహిళలు తలపై బతుకమ్మలను ధరించి, భక్తిశ్రద్ధలతో హనుమాన్ ఆలయాల వద్దకు, దేవిమాత మండపాల వద్దకు తరలివెళ్లారు. వర్షం కారణంగా ఈ ఏడాది బతుకమ్మ ఆడేందుకు ఇబ్బంది ఎదురైనా, తమ ఆనవాయితీని కొనసాగిస్తూ మహిళలు వర్షపు చినుకుల మధ్యనే బతుకమ్మ ఆట ఆడారు. సంకల్పం వర్షాన్ని సైతం లెక్క చేయలేదు. చివరకు, తమ ఆటపాటల అనంతరం ఆయా గ్రామాల శివారులోని చెరువులలో భక్తి పూర్వకంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మ పండుగ పట్ల చూపిన ఆసక్తిని పలువురు అభినందించారు.

## మలేషియా భరతనాట్య ప్రదర్శనకు చిన్నారి శ్రీయాన్షి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పట్టణానికి చెందిన సదమస్తుల శ్రియన్షి మలేషియా లోని కౌలాలంపూర్లో జరగనున్న బతుకమ్మ సంబరాల్లో తన భరతనాట్య ప్రదర్శనను ఇవ్వనుంది. ఆర్మూర్ పట్టణానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ జడ్.పి.హెచ్.ఎస్ భీమ్గల్, నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సదమస్తుల రమణ, సదమస్తుల సంధ్యారాణి దంపతుల కుమార్తె సదమస్తుల శ్రీయాన్షి ఈనెల 27న కౌలాలంపూర్, మలేసియాలో జరగబోయే, బతుకమ్మ దసరా సంబరాలు మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ - 2025 సంవత్సరానికి గాను సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ, యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఆర్మూర్ లోని నటరాజ నృత్య నికేతన్ లో డాక్టర్ బాశెట్టి మృణాళిని వద్ద ఈమె శిక్షణ పొందుతుందని, ఈ సందర్భంగా నాట్య గురువు డాక్టర్ బాశెట్టి మృనాలనికి శ్రియన్షి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్మూర్ లోని నారాయణ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న శ్రీయాన్షి అంతర్జాతీయ స్థాయిలో దీంతో రెండవ సారీ ప్రదర్శించనుంది. అయితే తొలిసారిగా గత ఏప్రిల్ లో దుబాయిలో శ్రియన్షి తన ప్రదర్శనను ఇచ్చింది. తాజాగా మలేషియాలో పాల్గొంటున్నందున కుమారి సదమస్తుల శ్రీయన్షిని వారి కుటుంబ సభ్యులు తమ్ముడు శ్రీయాన్, నాయనమ్మ యశోద, అమ్మమ్మ, తాతయ్యలు రచ్చ లింగమ్మ, నారాయణ, మామయ్య రచ్చ మల్లేష్, సుష్మా, రచ్చశ్రీనివాస్, పెద్దమ్మ పెదనాన్న శ్రీ సుధా, శ్రీనివాస్, బాబాయ్ సదమస్తుల ప్రసాద్, లక్ష్మి, అశ్విన్, అత్తయ్య మామయ్యలు చాట్ల జనార్ధన్, కవిత, శ్రేయాస్, దీక్షిత, పెంబర్తి జనార్ధన్, సుజాత, మనస్విని, తాతయ్య నాయనమ్మలు సదమస్తుల గంగాధర్, సదమస్తుల రమేష్, లక్ష్మి, కందుల నర్సయ్య, రామ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ రాజేష్, రాజేందర్, రాజ్కుమార్, సురేందర్, శ్యామ్, నాగేష్, నరేందర్, సంతోష్ ఠాగూర్, అంజు స్నేహితులు నిశాంత్ రెడ్డి, భరత్, ప్రదీప్, పూర్ణ, రాజ్ కుమార్, వంశీ, రఘు, రవి తదితరులు అభినందించారు.

## ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



లింగీ తాండలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు కళ ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వాసులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడుదాం మహిళల హక్కులకై నిలబడదాం అన్నారు. ప్రతి ఒక్క మహిళ పని ప్రదేశాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై, కుటుంబంలో ఎదుర్కొంటున్న సమస్యలపై, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఇలా అనేక సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ నిరంతరం మహిళల కోసం అండగా ఉంటూ బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి సంబరాలలో కూడా మహిళల నైపుణ్యాన్ని గుర్తించి వారికి ఉన్న టాలెంట్ ని బయటపెట్టేందుకు కృషి చేస్తోందన్నారు. ఐద్వా ఎలాంటి పిలుపునిచ్చిన మహిళలు ముందు వరుసలో ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో లింగీ తాండవాసులు పాపవ్వ, లక్ష్మి, అనిత, లక్ష్మి, మీరా బాయ్, నరసవ్వ, గంగమణి, సాయవ్వ, బూదమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎడపల్లిలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షులు, గొప్ప మానవతావాది, సంఘ సంస్కర్త అయిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా,మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచంధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా నాయకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశానికి చేసిన అపూర్వ సేవలను, ముఖ్యంగా ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతం యొక్క గొప్పదనాన్ని కొనియాడారు. ఆయన ఆశయాలను,విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు మోస్రా సాయి కుమార్,మండల కోశాధికారి అనిరుద్ గౌడ్, బూత్ అధ్యక్షులు మరాఠ వీరేందర్,సుధాకర్, కట్క%శీ% అరుణ్, ఒడ్డపల్లి శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ బర్దిపూర్ ప్రణయ్,ప్యాట గంగాధర్,లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, ద్యాకం సాయరెడ్డి, దేరాడి నగేష్, ప్రసాద్, మల్లెపూల నర్సింగ్, శశికుమార్ సహా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.




## మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ

**ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ**

**టీజీవో ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ల విడుదల**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయ, సాంస్కృతిక విశిష్టతను ప్రతిబింబిస్తుందని, అంతేకాకుండా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని గవర్నమెంట్ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ అన్నారు. రాష్ట్ర ప్రజాసాంస్కృతిక పండుగ బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ పోస్టర్ విడుదల కార్యక్రమం కంటేశ్వర్ లోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా జరిగింది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఈ పండుగను సాంస్కృతిక ఉత్సవంగా భావించి ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) జిల్లా కార్యదర్శి సంగం అమృత్ కుమార్, టీజీవో మహిళా విభాగం చైర్ పర్సన్ జయంతి కుమారి సంయుక్తంగా విడుదల చేసిన ఈ కార్యక్రమంలో టీజీవో పదాధికారులు దేవిసింగ్, పవనీ, నాగరాజు, చంద్ర, విఘ్నేష్ ఏ ఓ, సరస్వతి, విజయత, శ్రీతిల, సుజాత, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.రి

## నేడే చాకలి ఐలమ్మ జయంతి

**ఆమె పోరాట స్ఫూర్తి నేటి మహిళలు అలవర్చుకోవాలి!**

**కవి లెక్చరర్ వైద్య.శేషారావు**

**టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్**




వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు కు నాలుగవ సంతానంగా ఐలమ్మ జన్మించింది. పాలకుర్తి కి చెందిన చిట్యాలనర్సయ్య తో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తె లు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఆమె. ఈ భూమి నాది పండించిన పంట నాది ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటాను,తెలంగాణ ఉద్యమ కారిణి .తొలి భూపోరాటానికి నాంది పలికిన వీర నారి. దేశ్ ముక్ లపై కమ్యూనిస్టుల తో కలిపి పోరాటం చేసి విజయం సాధించి కాలినడకన వెళ్లి రోక లి బండ తో తిరగబడ్డ వనిత దోపిడీ దారుల కబంధ హస్తాల నుండి తన భూమిని తను తీసుకొని 90 ఎకరాల భూమి పంపిణీ చేసింది. ఇక్కడ ఈప్రస్త వన ఎందుకంటే నేటి మహిళ లు చిన్న చిన్న సమస్యలకె ఆత్మ విశ్వాసం కోల్పోయి బల వన్మరణంపొందుతూన్నారు. చదువుకున్న వారు సైతం తమ కు రావాల్సిన హక్కుల పై రాజీపడుతున్నారు. ఆమె ఒక బాగా వెనక బడ్డ ఉత్పత్తి కుల మైన రజక కులం లో పుట్టి చదువు లేకున్నాతన భూమి పై ఉన్న మమకారం తోతిరుగు బాటు చేసి తెలంగాణ లో ఒక మార్పుకు శ్రీకారం. ఒక చైతన్య దీప్తి. ఉత్పత్తికులాలు వెనుకబడిన కులాలు, మహిళలురాజ్యా ధికారం లో భాగస్వామ్యం కు చైతన్యము నింపిన ఆమె జన్మ దినాన్ని తెలంగాణ ప్రభుత్వం 2022అధికారికంగా నిర్వహించడం ఒక ముదువహం. ఒక తిరుగుబాటు బావుటాపోరాటా నికి డిగ్రీలు కాదు ఖలేజా ముఖ్యం. రజాకార్ల ఆగడాలకు అడ్డుగా నిలిచి దేశముక్ ల భూస్వామ్య పు పోకడలు ఎదిరించిభూమి కోసం పోరాడినఐలమ్మ తెలంగాణ జాతి రత్నం తెలంగాణ ఉద్య మ స్ఫూర్తికి కీలకతు రాయి అన్యాయాన్ని ఎదిరించిఅభ్యు దయ భావాలకుబీజం పోసి మహిళ శక్తి కినిరూపమానం ఐలమ్మ. నీ జ్ఞాన పాకాలు పదిలంగామదిలో స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి.

# “గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు..”

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించి పట్టు వస్త్రాలతో సత్కారం**

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ధర్పల్లి**

గత పది సంవత్సరాలు పదవీకాలంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ పేద ప్రజలకు ఇవ్వాల్సిన ఒక్క ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డి విమర్శించారు. ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో సామూహిక గృహప్రవేశ మహోత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. గృహప్రవేశం చేసిన కుటుంబాలను ఎమ్మెల్యే భూపతి రెడ్డి పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గంలో మొట్టమొదటిసారి గృహప్రవేశాలు జరగడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, అయితే రేవంత్ రెడ్డి సర్కార్ 20 నెలల్లోనే పేదల కలల్ని నిజం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం రేషన్ ఇస్తోందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వలేదు కానీ ఇప్పుడు నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. మూడు ఏళ్లకే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పోలిస్తే, స్థానిక మేస్త్రీలు కట్టిన ఇందిరమ్మ ఇళ్లు 50 ఏళ్లు నిలుస్తాయని అన్నారు. రైతు బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలతో రైతుకు అండగా నిలుస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగీత్య నాయక్, జిల్లా స్పోక్ పర్సన్ చెలిమెల నర్సయ్య, జిల్లా నాయకులు గాదరి మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, దర్పల్లి, హొన్నజీపేట సొసైటీల చేర్మెన్లు చెలిమేల మల్లికార్జున్, జనార్దన్ రెడ్డి, హొన్నజీపేట గ్రామ మాజీ సర్పంచ్ భగవంత్ రెడ్డి, సుభాష్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సీతాయిపేట్ మాజీ సర్పంచ్ లోక్కిడి విజయ రాములు, నాయకులు చెలిమేల శ్రీనివాస్, అబ్దుల్ హమీద్, బేల్దారి క్రిష్ణ, వాడి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 26-09-2025



# పోచారం అండతో.. అభివృద్ధి పథంలో సింగిల్ విండో

## సింగిల్ విండో చైర్మన్ ఎరువాల కృష్ణారెడ్డి....

**టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:**
మాజీశాసనసభాపతి,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అండతో, రైతు ల సంపూర్ణ సహకారంతో సింగిల్ విండో అభివృద్ధి పథంలో నడుస్తుందని సింగిల్ విండో చైర్మన్ ఎరువాల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మహాజనసభ ఆయనఅధ్యక్షతన ప్రశాంతంగా జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దీనికి రైతుల సహకారం తోపాటు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి ఎంతో ఉ ందన్నారు.పోచారం సహకారంతోకోటి రూపాయలతో భవనం నిర్మించడమే గాక, రైతులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో సింగిల్ విండో ఎంతో ముందు ఉ ందన్నారు.బాన్సువాడ నియోజకవర్గం లో అన్ని రంగాల అభివృద్ధి చేసిన పోచారంశ్రీనివాస్ రెడ్డి రైతుల పట్ల వారి సంక్షేమ పట్ల అహర్నిశలుకృషిచేస్తున్నారని చెప్పారు. మహాజన సభలో పలు తీర్మానాలుఏకగ్రీవంగాతీర్మానించారు. ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ నెల వరకు జమా ఖర్చుల ను కార్యదర్శి చదివి వినిపించారు. అనంతరంమినీ సౌండ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, నో డ్యూ లేకుండా రుణాలు ఇప్పించాలని, ఎన్డిసిసిబిబ్యాంకుమహాజనసభ కోరింది, వడ్లుఆరబెట్టి యంత్రాన్ని కొనుగోలుచేయాలనిడిసిఓఅనుమతి పోరాలని నిర్వహించారు. యాసంగి,వానాకాలంసంబంధించిన వడ్ల బోనస్ ఇప్పించుటకు ప్రభుత్వానికి కోరాలని



మహాజన సభ తీర్మానించారు.కొత్త వీక్లీ మార్కెట్లో వడ్లు ఆరబెట్టే కొరకు గ్రౌండ్ లెవెల్ చేయడానికి డి సి ఓ పర్మిషన్తీసుకోవాలనిమహాజనసభ ఏకగ్రీవంగా చేసింది. మహాజన సభ ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి నారాయణ రెడ్డి, రైతు నాయకులు కొర్ల పోత రెడ్డి, మాసాని అశోక్ రెడ్డి, మట్ట సాయిలు యాదవ్, మాజీ సర్పంచ్ ఆలీముద్దీన్ బాబా తదితరులు,పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఆందోళనకు దిగిన 28 మంది అంగన్వాడి టీచర్లను నసురుల్లాబాద్ పోలీసులు అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాకు వెళ్తున్న వారిని పోలీసులు నిజం సాగర్ లోని అతిథి గృహంలో నిర్బంధించారు. కనీస వేతనం, దసరా సెలవులు ఇవ్వకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.




# ట్రెక్కింగ్ క్యాంప్'కు నిజామాబాద్ ఎన్.సి.సి క్యాడెట్స్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**
ఈ నెల 25 నుంచి అక్టోబర్ 2 వరకు తిరుపతిలో నిర్వహించే ఎన్.సి.సి జాతీయ స్థాయి ఏపీ ట్రెక్కింగ్ – I క్యాంప్'లో నిజామాబాద్ గ్రూప్ నుంచి 51 మంది ఎన్.సి.సి క్యాడెట్స్ పాల్గొంటున్నారు. దీనిలో ఎన్.సి.సి 12 తెలంగాణ బెటాలియన్ నిజామాబాద్ నుంచి 8 ఎస్.డి, 6 జె.డి.క్యాడెట్స్ తో పాటు ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి పాల్గొంటున్నారని కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ట్రెక్కింగ్, అడ్వెంచర్ వంటి జాతీయ క్యాంపులు వివిధ ప్రాంతాలలో చేయడం వల్ల క్యాడెట్స్ లో జాతీయత భావం పెరుగుతుందన్నారు. ప్రకృతిని, పరిస్థితులను అర్థం చేసుకుంటారని, ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. క్యాడెట్స్'ను సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో జె.సి.వో.లు, ఎన్.సి.వో లు మంచి శిక్షణను అందిస్తున్నారని అభినందించారు. ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ... ఇటువంటి నేషనల్ క్యాంప్స్ వల్ల ఎన్.సి.సి విద్యార్థులకు శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. కష్టాలను ఎదుర్కొనే సామర్థ్యం, పట్టుదల ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలతో పాటు, ప్రకృతితో మమేకమవ్వడంతో పర్యావరణ పరిరక్షణపై క్యాడెట్స్ కు చక్కటి అవగాహన పెరుగుతుందన్నారు. ఎన్సిసి కార్యాలయ ఉద్యోగులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాలల, ఉపాధ్యాయులు ఎన్.సి.సి కేడేట్లను అభినందించారు.

# అమ్మాయిలకు కాత్యాయిని పూజ

## స్వాములచే పసుపు పారాని తాంబూలం ప్రధానం

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**
దేవి నవరాత్రులను పురస్కరించుకొని మాక్లూర్ కేంద్రంలో యువజనసంఘం నెలకొల్పిన దుర్గామాత, భక్తులకు కాత్యాయిని రూపంలో దర్శనమిచ్చారు. మహిళభక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యలు సమర్పించి, నరసింహుల సురేష్ పంతులు చేత పూజగావించి, మంగళ హారతులిచ్చారు. అమ్మవారి మాలాదారణ స్వాములు, 8 సంవత్సరాలలోపు బాలికలను కాత్యాయిని రూపంగా బావించి, వారి పాదాలకు పశువు,పారాని పూసి తాంబూలం ప్రధానం చేశారు.అలాగే నేడు దుర్గాదేవి పల్లకి సేవ ఉంటుందని కమిటి తెలిపింది.

# బిక్కనూర్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు..

## -ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

**టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**



బిక్కనూర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగానున్నాయి. దీనిలో భాగంగా ముఖ్యఅతిథిగా మన రాష్ట్రప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ విచ్చేస్తున్నారు. అని 27/09/2025 (శనివారము) రోజున సాయంత్రం 5 గంటలకుఎస్ వి గార్డెన్ లో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు సంబంధించి ఆహ్వాన పత్రిక అందజేశారు. పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. కావున పట్టణంలోని సోదరిమణులు ఎక్కువ మొత్తంలో పాల్గొని ఈ బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో విజయవంతం చేయగలరు అని కాంగ్రెస్ నాయకులు కోరారు.బతుకమ్మను ఎవరైతే సాంప్రదాయ పుష్పలతో చూడముచ్చటగా అలంకరిస్తారో వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ వంటి బహుమతుల ప్రధానము ఉంటుంది మరియు బతుకమ్మ పండుగ విశేషత గురించి సాంగ్స్ పాడిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేస్తారని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య ఉన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో గ్రామ పాలన కార్యాలయం ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**





బిక్కనూర్, మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో తహసిల్దార్ సునీత, ఆర్ ఐ, బాలయ్య, గ్రామ పాలన కార్యాలయం ప్రారంభించారు. గ్రామ పాలన అధికారులను ఇటీవలనే ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, గ్రామ పాలనాధికారి అశోక్, పెద్ద మల్లారెడ్డి రేషన్ డీలర్లు , ఇటిక్యాల సురేందర్ రెడ్డి, గట్టికే శ్రీనివాస్, మామిడి రాజు, మాజీ వార్డ్ మెంబర్, దుర్గయ్య, ఎమ్మార్వో సునీత , ఆర్ ఐ బాలయ్య కు పాలన అధికారి అశోక్,శాలువాతో సత్కరించారు.గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# “కవితా పఠనంతో ఆకట్టుకున్న ఘనపురం”

## నగదు బహుమతితో సత్కరించిన తెలంగాణ బీసీ కమిషన్ తొలి అధ్యక్షుడు డాక్టర్ బి. ఎస్. రాములు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో రవీంద్రభారతి ప్రధాన ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం జరిగింది. ఈ కవి సమ్మేళనానికి ఆహ్వానం అందుకున్న నిజాంబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారంగపూర్ తెలుగు ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్ పాల్గొన్నారు. ఈ కవి సమ్మేళనంలో ఆయన బతుకమ్మ అంతరార్థంపై “నేను” అనే శీర్షికతో కవితా పఠనం చేసి ఆకట్టుకున్నారు. వి శాంతి ప్రబోధ ఈ కవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ తొలి అధ్యక్షుడు డాక్టర్ బి. ఎస్. రాములు, తెలంగాణ సాహిత్య అకాడమీహకార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి ఘనపురం దేవేందర్ ను జ్ఞాపిక,నగదు బహుమతితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెల్లంకొండ సంపత్, నామాల రవీంద్ర సూరి, డాక్టర్ బండారు సుజాత, డాక్టర్ సిహెచ్ ఉషారాణి, మౌనశ్రీ మల్లిక్, వాసర చెట్ల జయంతిహతదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు..



**టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి /బిక్కనూర్**
కామారెడ్డిలో గల శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగినది .ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థినీలు పాల్గొని తమ యొక్క నృత్య ప్రదర్శనలతో అందరిని అలరింపజేశారు. బతకమ్మ ఆటపాటలను పాడుకుంటూ చాలా సరదాగా గడిపారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయానికి ఒక ప్రతిక అని తెలంగాణ ప్రజలుబతుకమ్మ పండుగను చాల ప్రతిష్టాత్మకంగ నిర్వహించు కుంటారు. అని బతుకమ్మ పండుగ ద్వార తెలంగాణ ప్రజలు ప్రపంచానికి ఒక మంచి ఆదర్శాన్ని చాటుతారు అని తెలియజేశారు. అదే విదంగా ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హన్మంత్ రావు, వైస్ ప్రిన్సిపాల్ కొలిమి సురేష్ రెడ్డి , వెంకటేష్ , కోఆర్డినేట్ రవి ,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో పాల్గొన్న వైద్యులు



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ,స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ,కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పరిధిలోని రామేశ్వర్ పల్లి, ఇస్సన్నపల్లి, కాచాపూర్,పల్లె దవఖానా లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డా, హేమిమా ఆధ్వర్యంలో కాచాపూర్ లో ఎం ల్ ఎచ్ పి, పూజా, శ్యామల ఏ ఎన్ ఏం మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. రామేశ్వర్ పల్లెలో డా,.అమిత ,మాధవి ఏ ఎన్ ఏం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఇస్సనపల్లి గ్రామంలో లో ఎం ల్ ఎచ్ పి, ప్రశాంత్ ,యశోద, ఏ ఎన్ ఏం పాల్గొని క్యాంపులను విజయవంతంగా నిర్వహించారు.

# 'ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి నారి కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లడిలోస్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కల్లడి ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 126 మంది మహిళలకు వైద్య పరీక్ష లు నిర్వహించడం జరిగిందని, పిల్లలకు సంబంధించిన సమస్యలు,మరియు కంటి,చెవి, గొంతు, మానసిక, పంటి, చర్మ సమస్యలు పరిక్షించి,తగిన సలహాలు,సూచనలు,చేసి మందులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.అలాగే 51 మంది మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ పద్మ, ఫార్మసీ ఆఫీసర్ నారాయణ, సూపర్ వైజర్ లు ప్రభాకర్, సుమతీ, ల్యాబ్ టెక్నీషియన్ భాగ్యలక్ష్మి మరియు సిస్టర్స్, ఆశాలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్ విడుదల

**టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:**
రాష్ట్రంలో మద్యం దుకాణాల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెండర్ల నోటిఫికేషన్ విడుదల కాగా, ఈ నెల 26 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం టెండర్లు నిర్వహించడం ఆనవాయితీ. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్‌ల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం ఆగస్టులోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దుకాణాల రిజర్వేషన్, దరఖాస్తుల స్వీకరణ షెడ్యూల్‌ను ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ ప్రకటించారు.



# మంజీర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## -చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండగ పూలని ప్రకృతిని పూజించి ఆరాధించే పండుగని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పేర్చి, పూజలు చేసి బతకమ్మ ఆట, పాటలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సురేష్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతులపై అవగాహన

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



సాలూర గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రం సీడర్ ద్వారా ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం,నేరుగా వరి విత్తడం, వంటి పద్ధతుల పై అవగాహన కలిపించారు. నీటి యాజమాన్యం పద్ధతులు తక్కువ నీటి తో పంటలు పండించే విధానాలను వివరించారు. ఆధునిక పద్ధతుల ద్వారాపెట్టుబడి భారం తగ్గడంకూలీల ఖర్చు సుమారుగా ₹8,000 వరకూ అదా కావడం తో పాటు నీటి వినియోగం నియంత్రణలో ఉండడంవంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్టు మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఇందుధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్వేత,ఏఈఓ అపర్ణ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు వీరాస్వామి, గణేష్ సాగర్, ఫణీంద్ర , మహేష్ పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

- పాఠశాలల అభివృద్ధి పనులు పక్కా ప్రణాళిక ద్వారా పటిష్ట చర్యలు
- కలెక్టర్ రాహుల్ రాజ్




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

టేక్మాల్ పీ.హెచ్.సీ, మోడల్ స్కూల్, కే.జీ.బీవీ పాఠశాలలో తనిఖీ స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు . గురువారం టేక్మాల్ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో పిల్లల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికల తయారుచేసిన సందర్భంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కడుపు మండి రోడ్ ఎక్కితే రాజకీయాలు అంటారా.. లబ్ధిదారుల ఆవేదన..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కడుపు మండి రోడ్డెక్కితే రాజకీయాలు అంటారా అయ్యా మేము డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులం. పొలాలు, స్థలాలు, బంగారు నగలు అమ్మి ఇంటి నిర్మాణాలు చేపట్టుకుంటే రెండేళ్లుగా బిల్లులు లేవు. బిల్లుల కోసం హౌసింగ్ఏఈనాగేశ్వరరావు ఇంటి చుట్టూ తిరిగి అలసిపోయి దిక్కుతోచని పరిస్థితులలో రోడ్డెక్కాల్సి వచ్చింది. రెండేళ్లుగా బిల్లుల గురించి మా గురించి కనీసం ఆలోచించని మమ్మల్ని పలకరించనికొందరుప్రజాప్రతినిధులు ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారంటూ మాట్లాడడం బాధాకరం. బిల్లుల కోసం తిరిగి అలసిపోయి కడుపు మండి అన్ని రాజకీయ పార్టీల నాయకులను సంప్రదించి మా కడుపు మంటను తెలిపితే, రాజకీయ నాయకులు ఫోటోల కోసం,లబ్ధి కోసం, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు లేకుండా నిరసన చేశారనిచెప్పడంఏమిటని నిలదీశారు.అవ్వపెట్టదు...అడుక్కతిననివ్వదు అన్నట్టుగా ఉంది మీమాటలు.బిల్లులకోసంఇప్పుడు మేము రోడ్డెక్కితే ఇల్లుల ఫోటోలు తీపిస్తున్నారు. ఇన్ని రోజులు మీకు గుర్తుకు రాలేదా? మా కోసం వచ్చి మాకు అండగా నిలబడ్డా అన్ని రాజకీయ పార్టీలకు రుణపడి ఉంటాం. మా బిల్లులు వచ్చేవరకు ఆందోళన కొనసాగుతుంది. హౌసింగ్ ఏఈ నాగేశ్వరరావు కనీసం ఇంటికి వెళితే.. ఇంట్లో ఉండి లేను అని చెబుతారు. అలాంటి అధికారి మంచి అధికారి పనిచేసే అధికారి ఎలా అవుతారు. పొలాలు, ఆస్తులు, భార్యల బంగారు నగలు అమ్ముకొని ఇల్లు కట్టుకున్న మాకు న్యాయం చేయండి సరిపోతుంది అని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, తదితరులు ,పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద భజన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణంలోని చైతన్య కాలనీ దుర్గామాత మండపం వద్ద మీర్జాపూర్ భక్త బృందం చే భజన కార్యక్రమంఅద్భుతంగానిర్వహించారు. సాంప్రదాయబద్ధమైన వెనుకటి తరం పాటలను పాడుతూ అలరించారు. అనంతరం అమ్మవారికి మంగళవారం తెలిసి జోల పాట పాడారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. భక్తులకు అల్పాహార ప్రసాదం ఏర్పాటు చేశారు. పూజారి దత్తు మహారాజ్ శాస్త్ర విషయాలను వివరించారు.

# నేడే ఇబ్రహీంపేట్‌లో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం..

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

నేడే బాన్సువాడ డి.ఎస్.పి.. సీఐ ల సమక్షంలో ఇబ్రహీంపేట్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తారు.ఇబ్రహీంపేట్ గ్రామంలో గత 20 రోజుల క్రితం అంబేద్కర్విగ్రహంచూపుడువేలును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంజరిగినవిషయం తెలిసిందే. అంబేద్కర్ విగ్రహానికి గ్రామమాలమహానాడునాయకులు మరమ్మతులు చేయడం జరిగింది. అందుకని బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం జరిగే కార్యక్రమానికి ముఖ్య అతితులుగా బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, బాన్సువాడ సిఐ అశోక్ లు ఇబ్రహీంపేట్ గ్రామానికి వస్తున్నారు. అందుకని అందరూ దళిత సోదరులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు దేశాయి పేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

# కుక్కల దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు...




టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బరంగేడ్గి గ్రామంలో గురువారం ఉదయం కుక్కలుబీభత్సం సృష్టించాయి. చైనాపురం కామప్ప అనే వ్యక్తిపై దాడి చేశాయి.కామప్ప ఇంటి వద్ద ఉండగా ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేసింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించిబాధితుడినిబాన్సువాడ ఏరియా ఆసుపత్రి కితరలించారు. గ్రామంలో విపరీతంగా కుక్కలు పెరిగిపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి యూనియన్ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ, ఈ నెల 27న నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజిలో హమాలి వర్కర్స్ యూనియన్ రెండో రాష్ట్ర మహాసభ జరుగనున్నదని తెలిపారు. రాష్ట్ర నాయకులు సభకు హాజరుకానున్నారని, బాన్సువాడ, బీర్కూర్, పిట్లం, బిచ్కుంద, మద్నూర్, ఎల్లారెడ్డి తదితర మార్కెట్ యార్డుల నుండి హమాలీలు, దడువాయి, స్వీపర్ కార్మికులు భారీగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ, అడుబల్లి రాజు, మారుతి, సాయిలు, భూమయ్య, హనుమాన్లు, అంజయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ సమైక్యతకు ప్రతీక బతుకమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని బుధవారం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రుల్లో దసరా ఉత్సవాల భాగంగా మూడవరోజు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలు సంస్కృతి స్ఫూర్తినిచ్చేలా బతుకమ్మలు అలంకరణ చేసి పాటలు కోలాట నృత్యాలు ఉత్సాహ భరితంగా పండగ వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ సూపర్డెంట్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత సమైక్యతకు ప్రతీక ఇది కేవలం పూల పండగ మాత్రమే కాదు మహిళల సాధికరితకు సమాజంలో వారి పాత్రకు ప్రతిక అని అన్నారు.పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి వన దేవతలు బ్రతుకు... అమ్మా... అని దీవించాలని.. ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు సూచకని బతకమ్మ ఆట పాటలు మన ఆత్మీయతను పరంపరలును కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, హెడ్ నర్సులు,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాన్సువాడ బిజెపి పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డిమాట్లాడుతూ..జనసంగ్ వ్యవస్థాపకులు భరతమాత ముద్దుబిడ్డ అంత్యోదయ సిద్ధాంతరూపకర్త దేశ ప్రతిష్ట వ్యవస్థకోసం జనసంగ్ పార్టీ స్థాపన ద్వారా దేశంలో పెను మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి అంత్యోదయ సిద్ధాంతంతో దేశంలో చిట్ట చివరి పేదవాడి అభివృద్ధి జరిగిన రోజే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం, మార్పు జరుగుతుందని జనసాంగ్ ద్వారా దేశానికి చాటిచెప్పి,పెను మార్పులు తీసుకొచ్చినటువంటి సిద్ధాంత రూపకర్త పండిత దీన్ దయాల్ అని ఆయన అన్నారు. జనసంఘ స్థాపనతో ప్రజలలో చైతన్యం ఆనాటి కాంగ్రెస్పార్టీచేసినటువంటి దేశ విభజనదేశంలో జరిగినటువంటి పెను మార్పులను రాజకీయ చైతన్యంతోసిద్ధాంతంఅయినటువంటి పార్టీగా జనసంగ్ ద్వారా రైతులలో చైతన్యం విద్యా ఆర్థిక చైతన్య వంటి వాటికోసం పోరాటం చేసినటువంటి మహానీయుడు దీన్ దయాల్ వారికి ఇవే మా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అనిల్, రామకృష్ణ, బిజెపి పట్టణ కార్యదర్శి వెంకట్, బిజెపి నాయకులు తోట శంకర్, సాయి రెడ్డి, భూమేష్, తదితరులు, పాల్గొన్నారు.

# సాదా బైనామాల భూభారతి దరఖాస్తుల పరిశీలన


## తుంగతుర్తి తాసిల్దార్ దయానందం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో పత్రిక సమావేశంలో తాసిల్దార్ దయానంద్ మాట్లాడుతూ భూమి పట్టాల కొరకు వచ్చినమాల దరఖాస్తులపై పరిశీలన చేస్తున్నామని తెలిపారు. బేస్తవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ 2020 నాటికి పెండింగ్ లో ఉన్న నాలుగు వేల 281 దరఖాస్తులతోపాటు వచ్చిన 2531 దరఖాస్తులపై పరిశీలన జరుగుతుందన్నారు. గ్రామాలలో భూములు అన్ని వాటితోపాటు వాటిని కొనుగోలు చేసిన రైతులకు నోటీసులు పంపిస్తామన్నారు. ముఖ్యంగా 2020లో తమ భూములకు పట్టాలు కానీ రైతులకు ఇటీవల జరిగిన భూభారతి సదస్సులో దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇలా ఉంటే ప్రభుత్వ భూములను కూడా పట్టాలు చేయాలని పేర్కొంటూ 266 మంది ద్వారా దరఖాస్తులు వచ్చాయని ఈ మేరకు వీటిని కూడా పరిశీలిస్తామని తెలిపారు.

# హనుమాజీపేట పిహెచ్సి కేంద్రంలో ప్రత్యేకంగా ఆర్థో శిబిరం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హనుమాజీపేట్ డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్తో డాక్టర్ సాయి అశోక్ కీళ్ల నొప్పులకు, నడుము నొప్పికి, వెన్నుపూస నొప్పికి, మోకాళ్ళ నొప్పులకు సంబంధించిన 71 మంది రోగులకు చికిత్స అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రవి, సూపర్వైజర్ పాపా, నర్సింగ్ ఆఫీసర్ స్వప్న,ఆరోగ్య కార్యకర్తలు అనురాధ, సావిత్రి, మీనా, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వన మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ారతీయజనసంఘ్వ్యవస్థాపకులు,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త,భరతమాత ముద్దుబిడ్డ శ్రీ పండిట్ దీన్దయాళ్ఉపాధ్యాయ 109జయంతిసందర్భంగా గురువారం నాడు అంకోల్ గ్రామం లో భవాని మత మందిరం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, కుమ్మరి రవికాంత్, శివ, సురేష్, సాయిలు, అశోక్, అనిల్, భవాని స్వామి లు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999





# హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రధానీ మోడీ ని, భాజపా నీ విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు**

**భాజపా జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట,సెప్టెంబర్25,టైమ్స్ఆఫ్ వార్త:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లోని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి, పేద ప్రజల అభివృద్ధి తోనే సాధ్యమవుతుందని ఆలోచించి ప్రజలకు భారమైన జీఎస్టీ పన్నును నాలుగు స్లాబులుగా ఉన్నదాన్ని తగ్గి రెండు స్లాబుల కిందికి తీసుకువచ్చి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టే విధంగా ఆటోమొబైల్ పరిశ్రమలు, ఫార్మా కంపెనీల లాభాలను తగ్గించి జీఎస్టిని తగ్గించడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందని ఆలోచించి జీఎస్టి తగ్గిస్తే దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం చాలా హాస్యస్పదంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ... లేనిపోని మాటలు చెప్పి దొంగ హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేక జనాల్లోకి పోయే ముఖం లేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి మోడీ ని విమర్శించడం తగదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామన్న హామీ ఇప్పటివరకు దరిదాపుల్లో కనపడడం లేదని, గ్యాస్ సిలిండర్ రూ.500 రూపాయలకు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు హామీని నెరవేర్చిన దిశగా వెళ్లలేదని, ఆసరా పింఛన్లు డబల్ చేసి ఇస్తామని మోసం చేసి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళ్ళు మూసుకుపోయాయా...? అని ప్రశ్నించారు. వికలాంగులకు రూ.6000 రూపాయల పెన్షన్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ మళ్ళీ మాయమాటలు చెబుతూ ప్రజల్ని మోసం చేయాలని చూస్తుందని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని, అప్పుడు వాళ్ళ పార్టీకి, నాయకులకు కళ్ళు తెరుచుకుంటాయని అప్పటివరకు భ్రమలో కొనసాగాలని మహేందర్ రెడ్డి విమర్శలు చేశారు.

# కాంగ్రెస్‌పై తప్పు మాటలు చెప్పిన వారికి కోర్టు తీర్పే చెంపపెట్టు

**సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి**

టైమ్స్ ఆఫ్ వార్త -సూర్యాపేట జిల్లా(పోతరాజు వెంకన్న)



గ్రూప్-1పై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ, డివిజన్ బెంచ్ తాజా తీర్పు వెలువరించింది. తదుపరి విచారణను అక్టోబర్ 15కి వాయిదా వేసింది. ఈ తీర్పును టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూసిన వారికి ఈ తీర్పే చెంపపెట్టు"లి అన్నారు. గ్రూప్-1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు నీచ రాజకీయాలు చేసి, వారి జీవితాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. దీంతో ర్యాంకర్ల తల్లిదండ్రులు ఆవేదన, భయాందోళనకు గురయ్యారని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూప్-1 ఉద్యోగాన్ని కూడా ఇవ్వలేదని, తాము చేయలేని పనిని ఈ ప్రజా ప్రభుత్వం చేస్తోందని, అందుకే వాళ్లు అసూయతో ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 'ప్రజా ప్రభుత్వానికి విద్యార్థులు, నిరుద్యోగులు, తెలంగాణ ప్రజలంతా అండగా ఉన్నారు. ఈ తీర్పుతో న్యాయస్థానాలపై విశ్వాసం మరింత బలపడింది" అని నవీన్ చారి స్పష్టం చేశారు.

# ఘనంగా గుజ్జ యుగంధర్ రావు జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు, అంతకుముందు శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలు, గుండగాని దుర్గయ్య, యాదగిరి, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, తడకమల్ల రవికుమార్,దేశబోయిన హరీష్, గోపగాని వెంకన్న, అశోక్,నాగమల్లు, వెంకటేష్, మల్లేష్, మల్లికార్జున్, నరేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హర్ష కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పట్టణంలోని శ్రీహర్ష జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల మహిళ అధ్యాపకులు, విద్యార్థినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పసుపు కుంకుమలతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి, ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినీలు అందరూ బతుకమ్మ పండుగ విశిష్టతను తెలుపుతూ, తీరు తీరు పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు. బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ, కార్యక్రమాన్ని ఆద్యంతం ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే పువ్వుల పేరుతో పండుగ నిర్వహించుకునే ఏకైక పండుగ రాష్ట్రంలోని బతుకమ్మ పండుగ అని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైనా బతకమ్మ పండుగ విశిష్టత అందరికీ తెలిసేలా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. కళాశాలలో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఇవి పాత తరాల తీపి గుర్తులు అని, వీటిని ఈనాటి ప్రజలకు అందించడమే లక్ష్యంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్ కుమార్, ప్రిన్సిపల్ లావణ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం పై కొనసాగుతున్న తనిఖీలు

**ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ తనిఖీలో ముఖ్యంగా బస్ స్టేషన్, దాబాలు, హోటళ్లు, పాన్ షాపులు, మరియు ప్రజలు ఎక్కువగా చేరుకునే ఇతర ప్రాంతాలలో అంటి సబోటేజ్ చెక్ నారకోటిక్ చెక్స్ నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ నార్కోటిక్ డాగ్ తనిఖీలో పాల్గొని, ప్రతి మూలను శ్రద్ధగా పరిశీలించాయి. ప్రజల భద్రతను కాపాడటం, నేరాలు నివారించడం, అక్రమ మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యం.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తు లను గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలు ప్రజల రక్షణలో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, ప్రజల సహకారం మరింత అవసరమని ఆయన అన్నారు.ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని, జిల్లా వ్యాప్తంగా శాంతి, భద్రత పరిరక్షణ కోసం పోలీసులు ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకుంటారని ఎస్పీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎసై సత్యనారాయణ, హవెళిఘనపూర్ ఎసై నరేష్ మరియు డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు

**ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయాన్ని అరికట్టేందుకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, పోలీసులు స్వాధీనం చేసుకున్న 5 కేసుల్లో 8 కేజీలు 150 గ్రాముల గంజాయిని నేడు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వీర్యం చేశారు. మాదక ద్రవ్యాల అడ్డుకట్ట, నియంత్రణ కోసం జిల్లా పోలీసులు నిరంతర దాడులు నిర్వహిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తెలిపారు.అలాగే, యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తగ్గించడానికి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టి, చెడు వ్యసనాల నుంచి రక్షించుకోవాలని సూచించారు.ఎవరైనా అక్రమంగా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100 కి తెలియజేయాలి అన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని బొక్కల గుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మండల తహశీల్దార్ పిసతీష్ కుమార్, నీటిపారుదల శాఖ డిఈ శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) గణపతి రాథోడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో 20 సంవత్సరల కఠిన కారాగార శిక్ష రూ.15వేలు జరిమానా

**జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లాలో జరిగిన పోక్సో (పోక్సో) కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్షను విధించింది. ఎంచర్ల దుర్గయ్య (వయసు 58 సంవత్సరాలు) అనే వ్యక్తి 6 సంవత్సరాల బాలిక పై అఘాత్యానికి పలుపడినందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ విచారణ పూర్తి చేసి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 15,000 జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పు వెలువరించారు. ఈ కేసులో అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డియస్పి యాదగిరి రెడ్డి గారు ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ సమగ్ర దర్యాప్తు జరిపి సాక్షులను ప్రవేశపెట్టారు. తీర్పు వెలువడటంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. బాలయ్య గారి వాదన, లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్, సీడో రవీందర్ గౌడ్, ఆనంద్ ల సహకారం విశేషంగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, బాలలపై లైంగిక దాడి వంటి ఘోర నేరాల్లో పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడరని, నిందితులు తప్పిం చుకోలేరని స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే మరింత వేగంగా న్యాయం సాధ్యమ వుతుందని, ప్రతి ఒక్కరూ బాలల రక్షణకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించి, తగిన రివార్డ్ మంజూరు చేస్తానన్నారు.

# విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి** నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పండరి విధి నిర్వహణలో ఉన్న సమయంలో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జూన్ నెలలో మరణించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కీర్తిశేషులు పండరి గారి భార్య చంద్రకళకు, విడో కోర్పస్ ఫండ్ క్రింద రూ. 1,00,000/- రూపాయల చెక్‌ను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పండరి గ కుటుంబ స్థితిగతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలు తెలుసుకున్నారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. వారి కుటుంబానికి రావలసిన మిగిలిన అన్ని బెనిఫిట్స్ త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ ఏ.ఓ.ని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్ వారి కుటుంబ సభ్యుల సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (26-09-2025)_times of varha main (13-2).qxd 9/26/2025 6:10 AM Page 10



# గని ప్రమాద వారసులకు క్లరికల్ పోస్టులు

### డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో ఒప్పందం

### గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, సింగరేణి యాజమాన్యం ఒప్పందం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయంపై గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) నకు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒప్పందం కుదిరింది. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. 2009 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ /మెకానికల్ /ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. వీరి తోపాటు ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులో నియామకం కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)చేసిన విజ్ఞప్తి మేరకు జూన్ 27న జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి 51 వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించారు. సింగరేణి సిఎండి ఎన్ బలరామ్, పర్సనల్ డైరెక్టర్ గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 5, 2025న సింగరేణి ప్రధాన కార్యాలయం లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడంతో గురువారం తాజా ఒప్పందం జరిగింది. ఈఒప్పంద ప్రకారం గని ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేని పక్షంలోనే ఏదైనా ఇతర డిగ్రీ అర్హత ఉన్న వారు గ్రేడ్ 3 క్లర్కు పోస్టుకు అర్హులు. సింగరేణిలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుంది. పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టులో నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులకు జనరల్ అసిస్టెంట్(కేటగిరీ-1)గా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిశ్వ భూషణ్ , సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, భూగర్భ గనుల జిఎం వై రఘు రామి రెడ్డి, పర్సనల్ జిఎం, ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, హెచ్ఆర్డి జిఎం టి వెంకట రామ రెడ్డి, సివిల్ జిఎం డి.వెంకటేశ్వర్లు, ఎంఎస్ జిఎం రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం రంగయ్య, కె వీరభద్రయ్య,ఎం సమ్మయ్య,మద్ది ఎల్లయ్య,వైవి రావు లు పాల్గొన్నారు.

## సిఆర్టీలకు పెండింగ్ వేతనాల విడుదలలో గూగులోతు దేశీరాం నాయక్ కృషి

### మూడు నెలల పెండింగ్ వేతనాల సమస్య పరిష్కారం

### ఉపాధ్యాయుల కృతజ్ఞతలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**




మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సేవలందిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల (సి ఆర్ టి)కు జూన్, జూలై, ఆగస్టు 2025 నెలల పెండింగ్ వేతనాలు విడుదల అయ్యాయి. ఈ వేతనాలు విడుదల కావడానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గూగులోతు దేశీరాం నాయక్ ప్రత్యేక కృషి చేశారు. బిల్లులు తయారు చేయించి ట్రెజరీకి పంపి, వెంటనే ఆమోదం తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ మాట్లాడుతూ %-% "ఉపాధ్యాయుల సమస్యల పట్ల గౌరవనీయులు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ సమయానికి పరిష్కారం చూపుతున్నందుకు మా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి" అన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖలో ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అనుమతి పత్రాన్ని ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఆమోదం పొందేలా చేసిన రాష్ట్ర సి ఆర్ టి అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్, లీగల్ అడ్వైజర్ రామ్మోహన్ కు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బాదావత్ శ్రీను, జిల్లా నాయకులు భుక్య భరత్, తేజావత్ హుస్సేన్ నాయక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

## 26, 27న ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 26న చాకలి ఐలమ్మ జయంతి, 27న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం గురువారం ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్పిఐ (ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన గుడికిందుల తిరుపతిని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ (ఏ)) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ తిరుపతికి నియామక పత్రం అందచేశారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తిరుపతిని పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గరిక వెంకటేశ్వర్లు, ధర్మపురి శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, దర్శనాల వెంకటస్వామి లు పాల్గొన్నారు.

## ఏరియా జిఎం కార్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు ముందస్తు బతుకమ్మ ఆటపాట సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ హాజరై, మాట్లాడుతూ, ముందుగా మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉద్యోగులు ఈ బతుకమ్మ ఆటపాటలో పాల్గొనడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలకు చాలా ప్రత్యేకమైనది తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ప్రజలందరిపై దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, జిఎం కార్యాలయ అన్ని విభాగాల హెచ్ఓడి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి, కళాశాల పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసి, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెన్నూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల (ఇ/మీ) పరిధిలో జరుగుతున్న నిర్మాణం పనులను



మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకులతో ప్రతి ఇంటికి సరిపడా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల అధికారిగా కొత్తూరు సత్యనారాయణ మూర్తి

### గ్రూప్ 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన బెల్లంపల్లి వాసి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి చిన్న బూధ గ్రామానికి చెందిన కొత్తూరు శ్రీనివాస్, లక్ష్మీ ల కుమారుడు కొత్తూరు సత్యనారాయణమూర్తి టిజిపిఎస్సీ ఫలితాలలో వాణిజ్య పన్నుల అధికారి (సిపిఓ) పోస్ట్ నకు ఎంపికయ్యారు. ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ అనుమతితో బుధవారం ప్రకటించిన గ్రూప్ 1ఫలితాల్లో కొత్తూరు సత్యనారాయణమూర్తి వాణిజ్య పనుల అధికారిగా పోస్ట్ కేటాయించగా, 25 సంవత్సరాల వయస్సులోనే గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం రావడం పట్ల అతని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. సత్యనారాయణ మూర్తి బెల్లంపల్లి లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకొని, బెల్లంపల్లిలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అనంతరం హైదరాబాద్ ఏవీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే సివిల్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకుంటూ, గ్రూప్ పరీక్షలకు సైతం హాజరు అవుతూ వస్తున్నాడు. ప్రస్తుత సత్యనారాయణమూర్తి కెవి రంగారెడ్డి కాలేజ్ ఆఫ్ లా లో ఎల్ఎల్బి రెండో సంవత్సరం చదువుతున్నాడు. సివిల్స్ లో సైతం తన ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, మూడోసారి సివిల్స్ పరీక్షలకు హాజరు కాగా, ప్రిలిమ్స్ ఉత్తీర్ణుడై, మెయిన్స్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాడు. బుధవారం గ్రూప్ 1 ఫలితాలు రావడంతో వాణిజ్య పన్నుల అధికారిగా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. సత్యనారాయణ మూర్తి మేనమామ అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోకానపల్లి శ్రీనివాస్ సివిల్స్ లక్ష్యంగా చేసుకోవాలని మార్గదర్శనం చేయడంతో సివిల్సే లక్ష్యంగా కృషి చేస్తున్నాడు. చిన్నతనంలోనే గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేయడం వలన ప్రతి వ్యక్తి లక్ష్యాలను చేరుకోవడం ఒక మంచి మార్గం ఏర్పాటుతుందని, దీనికి సత్యనారాయణమూర్తి ప్రత్యక్ష నిదర్శనమని పలువురు ఆయనను అభినందిస్తూ, కొనియాడారు.

## సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా కలవేన శంకర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాకు చెందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మూడవసారి ఎన్నికయ్యారు. పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ లో సెప్టెంబర్ 21 నుండి 25 వరకు నిర్వహించిన సిపిఐ 25వ జాతీయ మహాసభలో ఆయనను జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిపిఐ జిల్లా సమితి, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు లు మాట్లాడుతూ, కమ్యూనిస్టు నేత పి నర్సయ్య స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చిన కలవేన శంకర్, విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నుండి తన ఉద్యమాలను కొనసాగిస్తూ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)లో చేరి కార్మికుల కోసం కార్మికేతరుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రతి ఇంటికి నీటి వసతి కల్పించాలని ఆయన పోరాటాలు నిర్వహించారని తెలిపారు. శ్రీరాంపూర్ లో సింగరేణి కార్మికులకు సింగరేణి యాజమాన్యం అందించే ఉచిత విద్యుత్తును తొలగించినప్పుడు కార్మిక కుటుంబాలకు అండగా నిర్వహించిన ఉచిత విద్యుత్ పోరాటంలో ఆయన ఆసిఫాబాద్ జైల్లో జైలు జీవితం గడపారన్నారు మ. ఆయన ఇదే విధంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు, కార్మికులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఏరియా జిఎం రాధాకృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా సింగరేణి ఏరియాలోని కేకే ఓసీపీ లో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఓసిపి ఆవరణలో నిర్వహించిన చండీ హోమానికి ఏరియా జిఎం రాధాకృష్ణ హాజరై, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ఓసిపి మేనేజర్ కే రామరాజు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, జిఎం కమిటీ సభ్యులు సివి రమణ, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, యూనియన్ నాయకులు, గని కార్మికులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
26-09-2025
11

# యుఎన్‌జిఏ 80 సమ్మిట్ 2025

- బెటర్ టుగెదర్... 80 సంవత్సరాల మైలురాయి
- శాంతి అభివృద్ధి మానవ హక్కులపై దృష్టి సారిస్తున్న ప్రపంచ నాయకులు
- మల్టీ లాటరీజం.. పునర్ఘటన
- ప్రపంచాన్ని ఏకత్వంతో ముందుకు తీసుకెళ్లడానికే లక్ష్యంగా యు ఎన్ జి ఏ 80 సమ్మేట్ 2025
- న్యూయార్క్‌లో యు.ఎన్.జి.ఏ 80 సమ్మేట్ 2025లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి: ఖాజా భాయి

న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితి హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించబడుతున్న (ఎస్ డి జి సమ్మేట్ 2025),100 పైచిలుకు దేశాలకు చెందిన నాయకులు మిషన్ ది కార్బోనైజేషన్, రెన్యువల్బుల్, ఎనర్జీ పై దృష్టి సారించాలని భారతదేశ పార్లమెంటేరియన్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతేగాక యూఎన్ డి ఫార్మ్ స్, పాలస్తీన శాంతి చర్చలు కూడా ప్రభావితం చేశాయన్నారు. అమెరికాలోని న్యూయార్కు నిర్వహించబడుతున్న ఐక్యరాజ్యసమితి 80 వ (యు ఎన్ జి ఏ -80, సెప్టెంబర్ 22 నుండి 30 తారీఖు వరకు జరగ నున్నదని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముందుగా (సిఓపి- 2025)యునైటెడ్ నేషన్ జనరల్ సెక్రటరీ ఆంటోనీస్ ప్రారంభించారు. ఎస్‌డిజీస్‌లను ముందుగా తీసుకెళ్లినందుకు ప్రపంచ దేశాల ప్రతినిధులు దృష్టిసారి ఇచ్చారన్నారు. ముఖ్యంగా పర్యావరణ సుస్థిరత, వాతావరణ మార్పు గ్లోబల్ సౌత్ దేశాలకు చెందిన ఎంపీలు, ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు పాల్గొన్నారు. సైన్స్ చర్యలను డిమాండ్ చేస్తుందని, లా కామెంట్ చేస్తుందని, ఎకనామిక్స్ ఫోర్స్ చేస్తుందని, పీపుల్స్ కాల్ చేస్తున్నారని పార్లమెంట్ సభ్యులు, సమ్మేట్ ప్రతినిధి చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. విశాల స్థాయి శక్తి మార్పిడి, గ్లోబల్ వాతావరణ ఆవశ్యకత, పారిశ్రామిక డి కార్బనైజేషన్ అను అంశాలపై ప్రపంచ దేశాల ప్రతినిధులు చర్చలను కొనసాగిస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా దాదాపు 100 దేశాల నాయకులు కొత్త వాతావరణా లక్ష్యాలను ప్రకటించారన్నారు. అంతేగాక ఇన్ఫర్మేషన్ విశ్లేషణపై సమీక్షిస్తున్నారన్నారు. 1.5 సెంటీగ్రేట్ కూలబుల్ వార్మి లక్ష్యాని సాధించేందుకు వివిధ దేశాలు కొత్త ఎన్.బి.సిస్, ప్రకటించినట్లు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా భారత్ సిమెంట్ పరిశ్రమ, స్టీల్ సెక్టార్లలో డి కార్బనైజేషన్, నెట్ జీరో( సి ఓ 2) 2070, వేగవంతం చేయాలని వాళ్ళు ఉన్న దేశాలు వత్తులు తెచ్చాయని అన్నారు. ద ఎనర్జీ రిసోర్సెస్ ఇన్ స్టిట్యూట్ మరియు జిసిసిఏ ఇండియా (గ్లోబల్ సిమెంట్‌కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కలిసి రోడ్ మ్యాప్ (ఫర్ ద ఇండియా సిమెంట్ ఇండస్ట్రీ) నెట్ జీరో (సి ఓ2) నిమిషం బై 2070 అనే రోడ్డు మ్యాప్ ను యునైటెడ్ నేషన్ యుఎన్‌జిఏ 80, సమ్మిట్ 2025 విడుదల చేయనున్నదని వివరించారు. భారత ప్రభుత్వ నెట్ జీరో లక్ష్యం 2070 అనుగుణంగా సిమెంట్ పరిశ్రమ (ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఉత్పాదక 8 శాతం ఇన్స్టాల్ కెపాసిటీ బి కార్బనైజేషన్ మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. భారత్లో పర్ క్యాపిట సిమెంట్ వాడకం 275 కి జి అని, గ్లోబల్ సామాజిక 540 కేజీ లని, ఇన్ఫ్రా గ్రోత్ కారణంగా మిషన్ పెరుగుతుందని సబ్మిట్ అభిప్రాయపడిందని తెలిపారు.పి ఈ ఆర్ ఐ రోడ్ మ్యాప్ ప్రకారం రోడ్ మ్యాప్ ప్రకారం 2070 టెక్నాలజీ కీలకమని సబ్మిట్ భావిస్తుందన్నారు. 2030 ఏడిజీలో 15 శాతం మాత్రమే ట్రాక్లో ఉన్నాయని యునైటెడ్ నేషన్ హెచ్చరించింది అని అన్నారు. భారత్ గ్రీన్ జాబ్స్ ఎనర్జీ ట్రాన్స్మిషన్ ద్వారా లోకల్ గ్లోబల్ గ్యాప్ ను తగ్గించాలని సబ్మిట్ అభిప్రాయపడింది. శాంతి గవర్నమెంట్ పాలస్తీ నాటు స్టేట్ సొల్యూషన్ పై సభ్యులు చర్చించినట్లు అన్నారు. ఈనెల 27న భారత్ యు డి ఎస్ సి రిఫార్మ్, మల్టీ సోలార్ వరల్డ్ కోసం వాదిస్తుందని తెలిపారు. ఏ1 మరియు హెల్త్ అనగా ఏ1, గవర్నెన్స్ ఫ్రేమ్ వర్క్, ఎన్ సి డి లపై హై లెవెల్ మీటింగ్స్ జరగనున్నాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. భారత్ ఏ1 ఇన్నోవేషన్ ఎథికల్ గవర్నమెంట్ తో బ్యాలెన్స్ చేనున్నదని పార్లమెంటేరియన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ప్రముఖ కొన్ని అంశాలైన పర్యావరణ సుస్థిరత, శక్తి మార్పిడి, పారిశ్రామిక స్థిరత్వం వంటి కీలక అంశాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రసంగించనున్నారని చామల తెలిపారు. చామలతో పాటు హెబి ఈడెన్,బ్రియా స్కల్లర్, ఒక గవర్నర్ ఇల్లినాయిస్, డాక్టర్ వీర మహమ్మద్ సలవుద్దీన్, మహమ్మద్ రహమత్ కైముద్దీన్ (ఇండోనేషియా) ఇల్ ఫ్యూ హాంగ్,(దక్షిణ కొరియా) వివిధ 100 దేశాల నుండి వచ్చిన పార్లమెంటేరియన్స్, పర్యావరణ వేత్తలు. ఆయా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు

## లాభాల వాటాలో యాజమాన్యం ఒంటెద్దు పోకడలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి కార్మికుల చెల్లించే లాభాల వాటా విషయంలో సింగరేణి యాజమాన్యం ఒంటెద్దు పోకడలు అవలంబించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడుగు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా తాము సంస్థకు వచ్చిన నికర లాభాల నుండి 35 శాతం లాభాల వాటా కార్మికులకు చెల్లించమన్నామని కానీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో కలిసి 34 శాతంతో సరిపెట్టారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల సైతం రూ.10 వేలు చెల్లించా లని కోరినప్పటికీ రూ.5500లు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. కార్మికుల సొంతింటి పథకం, పెర్క్ పై ఐటి మాఫీ, మారుపేర్లు, కొత్త గనులు తదితర అంశాలను దసరా పండుగ అనంతరం యాజమాన్యంతో చర్చిస్తామన్నారు. కేకే 5 గనికి నాణ్యమైన డ్రిల్ రాడ్లు లేక కోల్ కట్టర్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, స్ట్రక్చరల్ సమావేశంలో నాణ్యమైన డ్రిల్ రాడ్లు గురించి, చర్చించి కార్మికులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు పంగ చంద్రశేఖర్, బుక్క రాజేందర్, భగవాన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు జిల్లా ఎంపిక

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు జిల్లా ఎంపిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందంచే తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై ఎంతో లాభం జరిగిందని శాస్త్రజ్ఞులు ఖరారు చేస్తూ, భావితరాలకు, వ్యవసాయ ఆధారిత పనులకు ఎంతో లబ్ది చేకూరుతుందని తెలుపుతూ, కేంద్రం 2 కోట్ల రూపాయల అవార్డును జిల్లాకు ప్రకటించిందని తెలిపారు.

## డ్రా పద్ధతిలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని 73, ఏ4 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎస్సి, ఎస్టి, గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మధ్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని 73, ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందన్నారు. ఎస్సీ లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నెంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నెంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం, డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వి9 కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

**డిజిటల్ మీడియా కొరకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి**

**ప్రజా సమస్యలపై వి 9 కృషి అభినందనీయం**



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వి 9 న్యూస్ చానల్ కార్యాలయాన్ని మంగళవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెను వి 9 న్యూస్ చానల్ చైర్మన్ వి అరుణ్ కుమార్ ఘన స్వాగతం పలుకుతూ, మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిజిఎఫ్ ఆధ్వర్యంలో సంఘం జాతీయ అధ్యక్షుడు మాసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వి 9 న్యూస్ ఛానల్ చైర్మన్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వి 9 చేస్తున్న కృషిని గుర్తిస్తూ, ప్రజా సమస్యలపై వి9 చేస్తున్న కృషి అభినందనీయమని చానల్ కృషిని ప్రశంసించారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. బాధితుల పక్షాన ధైర్యంగా ఎల్లప్పుడూ ఉంటూ, ప్రజా సమస్యలపై ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఇటీవల కాలంలో కొన్ని సోషల్ మీడియా మాధ్యమాల వేదికగా వ్యక్తిగత దూషణలు అధికమయ్యాయని, విమర్శ అనేది సిద్ధాంత పరంగా ఉండాలని, ఆ విధంగా రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. డిజిటల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా డిజిటల్ మీడియా పాలసీని తీసుకురావాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. జర్నలిస్టులు నిత్యం అనేక నిర్బంధాలు, అడ్డంకులు, అవరోధాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. జర్నలిస్టులందిరికి అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని, వారికి హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని తెలిపారు. నిర్బంధాలు ఎదుర్కొంటూ వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తూ సమాజంలో మీడియా ప్రముఖ పాత పోషిస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వి9 న్యూస్ చానల్ సామాజిక సమస్యలను ప్రజా వేదిక పైకి తీసుకు వస్తూ, ప్రజల గొంతుకగా ప్రజల విశ్వాసం, గౌరవం పొందుతుందని కొనియాడారు. మీడియా అండతో సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులు, హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## నింగికెగిసిన అగ్ని ప్రైమ్

(మొదటి పేజీ తరువాయి)..



నేవిగేషన్ సిస్టమ్‌లను అమర్చారు. దీంతోపాటు జీపీఎస్, నావిక్ శాటిలైట్ నేవిగేషన్లకు కూడా దీన్ని వాడుకొనే ఆప్షన్ ఉంది. ఇక ఈ మిసైల్‌కు ఉన్న కెనిస్టర్ డిజైన్ కారణంగా తేలిగ్గా ఎక్కడికైనా రవాణా చేసి భద్రపర్చవచ్చు. ఇది లాంఛింగ్‌కు అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఇప్పటికే అగ్ని-పి క్షిపణి పలు టెస్టుల్లో సామర్థ్యాన్ని నిరూపించుకొంది.

## ఆసియా కప్ సూపర్ 4.. నేడు లంకతో భారత్ ఢీ

దుబాయి: వరుస విజయాలతో ఇప్పటికే ఆసియాకప్‌లో ఫైనల్‌కు చేరుకున్న టీమిండియా శుక్రవారం శ్రీలంకతో జరిగే సూపర్4 చివరి మ్యాచ్‌కు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌ను ఫైనల్‌కు సన్నాహకంగా ఉపయోగించుకోవాలని టీమిండియా భావిస్తోంది. శ్రీలంక ఇప్పటికే ఫైనల్ రేసుకు దూరమైంది. వరుసగా రెండు మ్యాచుల్లో ఓడడంతో లంక టోర్నీ నుంచి నిష్క్రమించక తప్పలేదు. కనీసం చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి కాస్తయిన పరువును కాపాడుకోవాలనే లక్ష్యంతో లంక ఉంది. అయితే అసాధారణ ఆటతో ఆసియాకప్‌లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్న టీమిండియాను ఆపడం లంకకు శక్తికి మించిన పనిగానే చెప్పొచ్చు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ అద్భుతంగా రాణిస్తోంది. ఓపెనర్ అభిషేక్ శర్మ జోరుమీదున్నాడు. ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగి పోతున్నాడు. ఈసారి కూడా అతనిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. శుభ్‌మన్ గిల్ కూడా బాగానే ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా ఓపెనర్లు జట్టుకు కీలకంగా మారారు. అయితే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వైఫల్యం జట్టును వెంటాడుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా సూర్య తన బ్యాట్‌కు పనిచెప్పక తప్పదు. తిలక్‌వర్మ, హార్దిక్, సంజు శాంసన్, అక్షర్ పటేల్ తదితరులతో టీమిండియా బ్యాటింగ్ బలంగా ఉంది. అంతేగాక బుమ్రా, కుల్దీప్,అక్షర్‌లతో బౌలింగ్ కూడా బాగానే ఉంది.

## "భాష రాకున్నా భావాలతో సంభాషణ అద్భుతం"

**బధీరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భాష రాకున్నా భావాలతో సంభాషణ వ్యక్తం చేయడం అద్భుతం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం సందర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీస్ యూనియన్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవసరం అన్నారు. అలాంటి భాషను వినాలేని, మాట్లాడలేని బధిరులకు సమాచారాన్ని అర్థమయ్యే రీతిలో అందించేందుకు ఆవిర్భవించిందే సంకేత భాష విధానం అన్నారు. బాడీ లాంగ్వేజ్, శరీర కదలికలు, కనుబొమ్మలను కదపడం, ముఖ కవళికల ద్వారా ఎదుటి వ్యక్తితో సంభాషణ చేసే నైపుణ్యాన్ని సంకేత భాష అందిస్తుందని, వేళ్లు లేదా చేతి సంజ్ఞల ద్వారా మనసులోని భావాలను వ్యక్తపరచడం గొప్ప విషయం అన్నారు. 2018 సెప్టెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మొదటిసారిగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని, ఈ సంవత్సరం 2025 అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవ థీమ్ "సంజ్ఞా భాష హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు" అన్నారు. సంజ్ఞా భాషను ఉపయోగించే వారి హక్కును గుర్తించకుండా, మద్దతు ఇవ్వకుండా బధిరుల హక్కులను పూర్తిగా సాధించలేమని ఈ థీమ్ నొక్కి చెబుతుందన్నారు. బధీరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా స్థలం, నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సౌందర్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, భూపతి, దేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066